Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మనసేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 24 ఫిబ్రవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం దుబాయ్‌లో చిరకాల ప్రత్యర్థి పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకే పరిమితమైంది. ఇండియా 42.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లీ 111 బంతుల్లో సెంచరీ చేసి నాటౌట్‌గా నిలిచాడు.

## దాయాదిపై అలవోకగా..

పాక్‌ను చిత్తు చేసిన భారత్

6 వికెట్ల తేడాతో ఘనవిజయం

సెంచరీతో మెరిసిన కోహ్లీ



# గుట్టకు స్వర్ణ గోపురం



దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి దంపతులు


రాష్ట్రంలోనే ఎత్తున ప్రథమ స్వర్ణతాపడ గోపురం

రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో ఘనంగా కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 23 :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 11:54 గంటలకు ఆవిష్కరించారు. ఆగమశాస్త్ర ప్రకారం జరిగిన ఈ స్వర్ణ తాపడం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వానమామలై మఠం 31వ పీఠాధిపతులు రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. ఉదయం 9 గంటలకు మహా పూర్ణాహుతి వేద శాత్తుమరై, ఉదయం 11:54 నిమిషాలకు మూల నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుమూహూర్తన స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్స వం నిర్వహించారు. మహారాజ భోగ నివేదన పెరియాశాత్తుమరై వేడుకలను పాం చరాత్రాగమ శాస్త్రానుసారంగా రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేద పండితులు, పారాయనీయులు, అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. దేవాలయ చరిత్రలోనే ఒక మరుపురాని అపూర్వ సువర్ణ అధ్యాయమే ఈ సువర్ణ దివ్య విమాన గోపుర మహా కుంభాభిషేక ప్రతిష్ట మహెూత్సవం అని జీయర్‌స్వామి పేర్కొన్నారు. సుదర్శన చక్ర దర్శనం సమస్త భూత ప్రేత పిశాచ అనారోగ్య నివారకమని స్థల పురాణం తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, ఎంపీ చామల కిరణ్ కుమా ర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, మఠాధిపతులు, యాదా ద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రికి పూర్ణకుంభ స్వాగతం

స్వర్ణ గోపురం ఆవిష్కరణకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి దేవాదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో – మిగతా 2వ పేజీలో



# అంతుచిక్కని ఆచూకీ

కానరాని ఎనిమిది మంది జాడ

ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలోకి రక్షణ బృందాలు

కి.మీ. ఇవతలే ఆగిపోయిన వైనం

అత్యంత సంక్లిష్టంగా లోపలి పరిస్థితులు

4 మీటర్ల మేర బురద, మట్టి, నీళ్లు

హైకెపాసిటీ మోటార్లతో తొలగింపు చర్యలు

కుంగిపోయి.. అడ్డుగా పడిన టీబీఎం పరికరాలు

రంగంలో సైన్యం, నౌకాదళం సహా పలు బృందాలు

ఘటన స్థలం వద్ద మంత్రి ఉత్తమ్ పర్యవేక్షణ

సొరంగంలో ఆరు గంటలున్న మంత్రి జూపల్లి

2లో

'మనోజ్.. శ్రీనివాస్.. సందీప్.. ఎక్కడున్నారు. మనోజ్.. వినిపిస్తోందా.. అంటూ పదేపదే బిగ్గరగా అరుస్తూ.. రక్షక దళాల అన్వేషణ. కానీ, లోపలి నుంచి ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు సొరంగంలో సుమారు కిలోమీటరు మేర నీటి ప్రవాహం, నాలుగు మీటర్ల ఎత్తున.. అర కిలోమీటరు దూరం పేరుకుపోయిన బురద.. కన్ను పొడుచుకున్నా కనిపించనంత చీకటి.. ప్రమాదస్థలానికి సమీపాన మార్గానికి అడ్డుగా చెల్లాచెదురుగా పడిపోయిన ఇనుపరాడ్లు, ఇతర పరికరాలు.. లోపలికి, బయటికి సమాచార వినిమయం చేసే వ్యవస్థలూ ధ్వంసం.. ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో నెలకొన్న అత్యంత సంక్లిష్ట పరిస్థితులివి.



# మందుబాబులకు కిక్



కొత్త లిక్కర్ బ్రాండ్‌లకు సర్కార్ ఆహ్వానం

విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్న టీజీబీసీఎల్

నాణ్యత, ఆరోపణలు లేనట్టు సెల్ఫ్ సర్టిఫికేషన్ తప్పనిసరి.. అభ్యంతరాలపై విచారణ తర్వాత కొత్త బ్రాండ్‌లకు అనుమతి - 2లో

# ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చు!

ఏమీ చేయకుండా అభివృద్ధిపై సవాళ్లు విసరడమేంటి?

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం లేదు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

ఆదిలాబాద్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 23:** దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపి భారీ మెజార్టీతో గెలిపిస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబా ద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ సీఎం రేవంత్‌పై చాలా మంది నేతలు అసంతృప్తితో ఉన్నారని, ప్రభు త్వం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఆదాయంపై అంచనా లేకుండా అధిక ఖర్చులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితి, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించ డం లేదని, ప్రాజెక్టులు పూర్తి చేయ డం లేదని, దీంతో బిల్డర్స్ పనులు ఆపేశారన్నారు. బిల్డర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు వాటాలు అడుగుతున్నారని ఆరోపించారు. అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాళ్లను తాను స్వీకరిస్తున్నారని.. 20, 30 శా తం అభివృద్ధి చేసి సవాల్ విసిరితే బాగుండేదని, ఏమి చేయకుండా స వాల్ విసరడం ఏంటని ఎద్దేవా చేశా రు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులు, యువతతో కలిసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలను గెలిపించా లని కోరారు. అంతకు ముందు ఎం పీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, హరీశ్‌రావులతో కలిసి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందంతో పాటు పలు వురు నాయకులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లకు పూర్తి మద్దతు..


బీసీ రిజర్వేషన్లకు బీజేపీ పూర్తి మ ద్దతు ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం లేదని, కులగణనను తాము అడ్డుకుంటున్నామనేది అవాస్తవమని చెప్పారు.

# బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే

ఎస్సీ వర్గీకరణను సుగమం చేశాం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**కరీంనగర్, ఫిబ్రవరి 23:** బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని, తమకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటేనంటూ బీజేపీ హస్తం పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. ఎవరు ఎవరితో ఉన్నా రో తేల్చుకుందామంటూ కమలం పార్టీకి సవాల్ విసిరారు. ఎంపీ ఎన్నికల్లో ఎవరు – 2వ పేజీలో

# కైలాష్‌కు ప్రధాని కితాబు





గిరిజన భాషల పరిరక్షణలో ఆదిలాబాద్ ఉపాధ్యాయుడు

ఏఐతో కొలామి భాషలో పాట కంపోజ్

119వ 'మన్‌కీ బాత్' ఎపిసోడ్‌లో కొనియాడిన మోదీ

కొత్త టెక్నాలజీ వినియోగంలో ఎవ్వరికీ తీసిపోరని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు తొడసం కైలాశ్ సేవలను ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. కృత్రి మ మేధ(ఏఐ) సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కంపోజ్ చేయడం ద్వారా గిరిజన భాషలను పరిరక్షించడంలో కైలాష్ తమకు సాయం చేసినట్టు ప్రధా ని వెల్లడించారు. 'మన్‌కీ బాత్' 119వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఆదివారం పాల్గొని మాట్లాడారు. కొత్త టెక్నాలజీలను వినియోగించుకోవడంలో భారతీయులు ఎవరికీ తీసిపోరని ప్రధాని పేర్కొన్నారు. పారిస్ వేది కా జరిగిన ఏఐ సమ్మిట్ విశేషాలను ప్రజలతో పంచుకునే సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ రంగంలో భారత్ పురోగతిని ప్రపంచం గుర్తించి ప్రశంసించినట్టు వెల్లడించారు. ఇస్రో తన 100వ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేయడాన్ని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. ఈ విజయం యావత్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నట్టు పేర్కొన్న ప్రధాని.. గత 10 సంవత్సరాల్లో ఇస్రో దాదాపు 460 ఉపగ్రహాలను లాంచ్ చేసినట్టు వెల్లడించారు. ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల భాగస్వామ్యం పెరగడం మంచి పరిణామమన్నారు. ఈ క్రమంలోనే నేషనల్ సైన్స్ డే గురించి ప్రధాని ప్రస్తావించారు. యువత, పిల్లలు ఏదైనా ఒక రోజును ఎంపిక చేసుకుని ఆ రోజు మొత్తం శాస్త్రవేత్తగా వ్యవహ రించాలని పిలుపునిచ్చారు. ఇలా చేయడం ద్వారా సైన్స్‌పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. అంతేకాకుండా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు తన సోషల్ మీడి యా ఖాతాలను నిర్వహించే – మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనాగ్రహం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 24 ఫిబ్రవరి, 2025

# మందుబాబులకు కిక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** టీజీబీసీఎల్ (తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్) కొత్త లిక్కర్ బ్రాండ్లను ఆహ్వానించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆదివారం నుంచి కొత్త లిక్కర్ కంపెనీల నుంచి దరఖాస్తు లు తీసుకుంటుంది. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్ల నుంచి అర్జీలు స్వీకరించాలని నిర్ణయించారు. దీంతో ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలు తమ లిక్కర్ ఉత్పత్తులను తెలంగాణలో అమ్ముకొనే వీలు కలిగింది. అయితే టీజీబీసీఎల్‌లో రిజిస్టర్ కానీ కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపుతు న్న తమ మద్యం అమ్మకాల్లో నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి ఆరోపణలు లేవని సెల్ఫ్ సర్టి ఫికేషన్ జతపర్చాలని పేర్కొంది. పలు కొత్త కం పెనీలు తెలంగాణలో మద్యం ఉత్పత్తులను అమ్ముకునేందుకు గతంలోనే టీజీబీసీఎల్ అనుమతి ఇచ్చింది. కానీ కొత్త కంపెనీలపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమ తులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపేసింది.

**కొత్త పాలసీకి శ్రీకారం..:** కొత్త లిక్కర్ బ్రాండ్ల ఆహ్వానానికి సంబంధిం చి ప్రభుత్వం నూతన విధానానికి నాంది పలికింది. కొత్త దరఖాస్తులు ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్‌ను ఆదేశించింది. దీంతో తెలంగాణలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్ల నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి టీజీబీసీఎల్ ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన అర్జీలను 10 రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయించారు. దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. టీజీబీసీఎల్‌లో రిజిస్టరై ఇప్పటికే సరఫరా చేస్తున్న సప్లయర్లు మాత్రం ప్రస్తుతమున్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. టీజీబీసీఎల్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ తెలిపింది.

# గుట్టకు స్వర్ణ గోపురం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. బంగారు స్వర్ణగోపర జ్ఞాపికలను అందజేశారు. రాష్ట్రంలోనే ఎత్తున ప్రథమ స్వర్ణతాపడ గోపురం ఇదేనని సంబంధిత అధికారులు తెలిపారు. 50.5 అడుగుల ఎత్తు, 10,759 చదరపు అడుగుల వైశాల్యం ఉందన్నారు. 68 కిలోల బంగారం కేటాయించగా, 80 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు.

# కైలాష్‌కు ప్రధాని కితాబు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం మహిళలకు ఇవ్వనున్నట్టు ప్రధాని ప్రకటించారు. అలాగే భారత్ ఆరోగ్యవంతమైన దేశంగా మారాలంటే ఊబకాయం సమస్య ను పరిష్కరించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓ అధ్యాయనం ప్రకారం ప్రతి 10 మందిలో 8మంది ఊబకాయంతో బాధపడుతున్నట్టు చెప్పారు. ఈ సమస్య నుంచి బయటపడేందుకు వంట నూనె వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ క్రమంలోనే జావెలిన్ త్రోయర్ నీరజ్‌చోప్రా, బాక్సర్ నిఖత్.. ఊబకాయంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# బీఆర్‌ఎస్, బీజేపీ రెండూ ఒకటే

(మొదటి పేజీ తరువాయి)

ఎవరికి సాయం చేశారో ప్రజలకు స్పష్టంగా తెలుసునన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసమే బీఆర్ఎస్ అభ్యర్థిని నిలపలేదని ఆరోపించారు. అనేక మాటలు చెబుతున్న బీజేపీ.. బీసీ రిజర్వేషన్లపై తమ వైఖరేమిటో స్పష్టం చేయలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు 50% దాటొద్దన్న రాజ్యాంగ నిబంధనను సవరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందా అని ప్రశ్నించా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కమిషన్ వేసి కులగణనపై సర్వే చేశామని, బీసీల కు న్యాయం చేసేందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగ మం చేశామని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రధాన అంశాలపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత బీజేపీపై ఉందన్నారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీప్రకారం ఉద్యోగాల కల్పనకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, ఇప్పటికే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల ఆగిపోయిన డీఏలలో ఒక డీఏను ఉద్యోగులకు ఇచ్చినట్టు చె ప్పారు. 317 జీవో పుణ్యం బీజేపీదేనని, దానికి సహకరించించిది బీఆర్ ఎస్ కాదా బీజేపీ సమాధానం చె ప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో డీఎస్సీ నిర్వహించి పదివేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందన్నారు. గ్రూప్ పరీక్షను అడ్డుకోవడానికే బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నించాయని ఆరోపించారు. రాబోయే కాలంలో పట్టభద్రులకు ఏం చేస్తారో చెప్పని బీజేపీ, కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేసి విజయం సా ధించాలని చూసోతందన్నారు. తె లంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మాని ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్ర భుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అ డ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజూరాబాద్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేంద ర్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొన్నారు.

# రేవంత్‌కు రక్షణ కవచంగా బీజేపీ

**ఆ పార్టీలో చేరతానని హామీ ఇచ్చారు.. కేంద్రం రేవంత్‌ను కాపాడుతోంది: కేటీఆర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** కాంగ్రెస్ సీఎం అయిన రేవంత్‌రె డ్డికి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోందని బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. రాజకీయంగా ఢిల్లీలో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం బీజేపీ.. కాంగ్రెస్ రేవంత్‌రెడ్డికి కాపు కాస్తోందన్నారు. ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి అనేక స్కాములకు పాల్పడుతున్నా, కేంద్రం ఇప్పటిదాకా కనీసం స్పందించలేదన్నారు. ఒకప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపైన ఆగమేఘాల మీద స్పందించి కేంద్ర ప్రభుత్వ సంస్థలను రంగంలోకి దించి, విచారణల పేరుతో వేధింపులకు గురిచేసిందన్నారు. ఇ క్కడి కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్ వాల్ కూలిన ప్ర మాదంతో పాటు తాజాగా ఎస్ఎల్బీసీ సొ రంగంలో జరిగిన పెను ప్రమాదాలపైన కనీసం స్పందించడం లేదన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బీజేపీపై విమర్శలు చేస్తూ పోరాటం చేస్తున్నానని చెప్పుకొని తిరుగుతుంటే.. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు.

**అమృత్ నిధులు కట్టబెట్టినా చర్యలేవి..:** అమృత్ పథకంలో భాగంగా కేంద్రం రాష్ట్రానికి రూ.1,337 కోట్లు ఇస్తే ఆ నిధులను సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత బావ మరిదికి అప్పనంగా కట్టబెట్టారని, ఈ స్కా మ్ వివరాలను కేంద్రానికి అందజేసినా కనీసం స్పందించడం లేదన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ నిర్మాణరంగ సంస్థల నుంచి చదరపు అడుగుకి రూ.150 చొప్పున రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీలతో పేరుతో ఆర్ఆర్ టాక్స్ రూపంలో పన్ను వసూలు చేస్తుందని స్వయంగా ప్రధాని మోదీ ఆరోపించిన అంశంపై ఇప్పటిదాకా బీజేపీ తిరిగి ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ని మంత్రి పొంగులేటిపైన ఈడీ దాడులు చేసి, భారీగా నగదుతో పాటు ఆస్తులను గుర్తించినట్టు వార్తలొచ్చి 5 నెలలు దాటినా ఇప్పటిదాకా ఆ అంశంపై కనీసం ఒక్క ప్రకటన కూడా రాలేదన్నారు.












**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 23:** శ్రీశైలం ఎడమ గట్టు టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో చిక్కుకుపోయిన కార్మికులను కాపాడే రెస్క్యూ టీం ఆపరేషన్ టెన్షన్ వాతావరణం మధ్య సాగుతోంది. ప్రమాదం జరిగి 40 గంటలు గడుస్తున్నప్పటికీ కార్మికుల క్షేమసమాచారం రాకపోవడం తో కార్మికుల కుటుంబ సభ్యులతో పాటు ప్రజలను కలవరపెడుతోంది. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి అని గ్రహించినప్పటికీ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సుమారు ఐదున్నర గంటలపాటు ప్రమాదం జరిగిన ప్రాంతానికి సొరంగ మార్గంలో రెస్క్యూ టీమ్‌తో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సొరంగ మార్గంలోని 14 కిలోమీటర్ల దూరంలో సుమారు మూడు మీటర్ల పరిధిలో నీటిఊట వల్ల మట్టిదిబ్బలు కూలి ప్రస్తుతం నీటి ఉధృతి వల్ల సుమారు 200 మీటర్ల వరకు ఆరు మీటర్ల ఎత్తులో బురదనీరు పేరుకుపోయింది. దీంతో రెస్క్యూ ఆపరేషన్ చేసేందు కు అడ్డంకిగా మారింది.

**ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్నది వీరే..**




# బీజేపీ బీసీల పార్టీ

**నా పుట్టుక ఆర్ఎస్ఎస్, బీజేపీలోనే.. మోదీ కులంపై రేవంత్ విమర్శలు సరికాదు: ఆర్ కృష్ణయ్య**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** తన రాజకీయ ప్రస్థానం ఆర్ఎస్ఎస్, బీజేపీలోనే ప్రారంభమైందని.. వెంకయ్యానాయుడు సహా ఎంతోమంది బీజేపీ సీనియర్లతో కలిసి అనేక పోరాటాలు చేసినట్టు బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. మోదీ పక్కా బీసీ అనీ, ఆయన ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం బీజేపీ పూర్తిగా బీసీల పార్టీగా మారిపోయింద న్నారు. బీసీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి ఆదివారం తొలిసారి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక యోగి అని.. అంతటి గొప్ప వ్యక్తి కులంపై రేవంత్‌రెడ్డి లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. ఇది ముమ్మాటికీ సరికాదన్నారు. మోదీ ప్రధాని అయ్యాక భారత కీర్తి ప్రతిష్ఠలు ఖండాంతరాలు దాటాయని... అమెరికా కూడా భారత్‌కు పట్టం కడుతోందని, గతంలో ఎప్పుడూ ఇంతటి ఖ్యాతి రాలేదని అన్నారు. తెలంగాణలో రాబోయ్యేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి భారీగా నిధులు వచ్చి స్వర్ణ తెలంగాణగా మారుతుందన్నారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగానూ ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మిగులు నిధులున్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులకుప్పగా మార్చాయని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశం రాష్ట్రాల పరిధిలోనే ఉంటుందని, వారికే నిర్ణయాధికారం ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. బీసీ కులగణనను కాంగ్రెస్ సమర్థించుకుంటోందని.. కానీ ఓటర్ లిస్ట్, విద్యార్థులు, చిన్న పిల్లలు మొత్తం కలిపితే తెలంగాణ జనాభా 4 కోట్లు దాటుతుందన్నారు. ఆధార్ కార్డుల ప్రకారం చూసుకున్నా 3.8 కోట్ల మంది ఉన్నారని... కానీ కులగణనలో తప్పుడు లెక్కలు చూపించారని విమర్శించారు. ప్రతీ చిన్న పనికి మీడియాలో ప్రకటనలు ఇచ్చి గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్... కులగణన అద్భుతమని భావిస్తే యాడ్స్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పలువురు బీసీ సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన వారు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.

# రేవంత్.. పౌరుషం చచ్చిపోయిందా..?

**కేసీఆర్‌ను జైల్లో వేస్తానన్న ప్రతిజ్ఞ మరిచావా..**

**అవినీతి కేసుల్లో సాక్ష్యాలున్నా తాత్సారమేంటి?**

**వరి వేయొద్దన్న కాంగ్రెస్ సర్కారుకు ఉరే**

**25 వేల కొలువులకు నోటిఫికేషన్ వేసి..**

**50 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు..?**

**పైరవీల కోసం ప్రజా భవన్‌కు టీఎన్జీవోలు**

**పాలకులకు టీచర్ సంఘాల బాకా: బండి**



**హైదరాబాద్/మిల్స్‌కాలనీ(వరంగల్)/మందమర్రి రూరల్, ఫిబ్రవరి 23:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో పౌరుషం, చీమూ నెత్తురు చచ్చిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "రేవంత్‌రెడ్డి గారూ.. బిడ్డ పెళ్లి నాడు కేసీఆర్ మిమ్మల్ని అరెస్టు చేసి జైల్లో వేయించినప్పుడు.. మిత్తితో చెల్లిస్తానని ప్రతిజ్ఞ చేశారు కదా..? మరి ఇప్పుడు మీరే సీఎం. కాళేశ్వరం, డ్రగ్స్, కార్ రేస్, ఫోన్‌ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్ కుటుంబం పాత్ర ఉందని, ఆధారాలున్నాయని మీరే చెప్పారు. 14 నెలలైనా ఎందుకు అరెస్టు చేయలేదు..? మీలో పౌరుషం చచ్చిపోయిందా..? లేక ఢిల్లీలో మీ పార్టీ పెద్దలతో కేసీఆర్ డీల్ కుదుర్చుకున్నందుకు ఆయన కుటుంబాన్ని వదిలిపెడుతున్నారా?" అని నిలదీశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వరంగల్, మంచిర్యాల జిల్లా మందమర్రిలో సంజయ్ మాట్లాడారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఉద్యోగ విరమణ చేయబోతున్న 10 వేల మందికి బెనిఫిట్స్ (రూ.11వేల కోట్లు) ఇచ్చే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని.. అందుకే ఉద్యోగ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచబోతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని సగం దోచుకున్నారని, మిగిలిన సగాన్ని కాంగ్రెస్ దోచుకుంటోందని విమర్శించారు.

**నదుల్లో నీరున్నా.. వాడుకోలేదు..**

రెండో పంటకు వరి వేయొద్దంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మరి ఏ పంట వేయాలో స్పష్టం చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు. ఏ పంట వేయాలో ప్రణాళిక లేకుండా వరి వేయొద్దంటే ఎలా అని ప్రశ్నించారు. రెండు పంటలకు నీళ్లు ఇవ్వాల్సింది పోయి, నీళ్లు లేవని చెప్పడమేంటని మండిపడ్డారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీరున్నా రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనం వల్ల వాడుకోలేకపోయారని విమర్శించారు. కృష్ణా జలాలను కేసీఆర్ ఏపీకి దోచిపెడితే.. ఇప్పుడు రేవంత్ కూడా అదే పనిచేస్తున్నారని మండిపడ్డారు. వరి వేయవద్దన్న కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెసకు పడుతుందని హెచ్చరించారు. వరి వేస్తే రైతులకు ఉరేనన్న కేసీఆర్‌కు ప్రజలు ఓటుతో ఉరి వేశారని చెప్పారు. శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ సమాజం బీజేపీని మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు ఓట్లు వేయని వారి కోసం మనమెందుకు పోరాడాలని కార్యకర్తలు అడుగుతుంటే సమాధానం చెప్పలేకపోతున్నామన్నారు. 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 50 వేల ఉద్యోగాలను ఎలా ఇచ్చిందో అర్థం కావట్లేదన్నారు. ఉపాధ్యాయ సంఘాలు పాలక పార్టీలకు కొమ్ము కాస్తూ.. టీచర్ల సమస్యలను గాలికొదిలేస్తున్నాయని ఆరోపించారు.



# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యోగాల భర్తీ

**ఎలక్ట్రిసిటీ ఇంజినీర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఆ శాఖ లో ఉద్యోగాలను భర్తీ చేస్తామని, తద్వారా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ప్రజా భవన్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్ (టీఈఏ ఈఏ) నేతలు డిప్యూటీ సీఎంను కలిశారు. రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని 100% జెన్కో ఆధ్వర్యంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల డిప్యూటీ సీఎంకు ఇంజినీర్లు కృతజ్ఞతలు తెలిపారు. జెన్‌కో, ట్రాన్స్ కో, డిస్కం కంపెనీల్లో నియామకాలు, పదోన్నతులకు సంబంధించిన సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇటీవల ఇచ్చి న పదోన్నతుల గురించి త్వరలోనే ఉత్తర్వులు వచ్చేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టీఈఏఈఏ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు హరీశ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఏఈలు యాదగిరి, సమీర్, పిల్లి రాజు, అనిల్ రెడ్డి, అశోక్, మధు పాల్గొన్నారు.

# రేపట్నుంచి హైదరాబాద్‌లో బయోఏషియా

**సదస్సును ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హెచ్ఐసీసీ వేదికగా రెండ్రోజుల పాటు కార్యక్రమాలు**

**50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధుల హాజరు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** జీవ విజ్ఞాన రంగం(లైఫ్ సైన్సెస)లోని పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, విధాన రూపకర్తలను ఒక వేదికపైకి తీసుకొచ్చే బయో ఏషియా సదస్సుకు రంగం సిద్ధమైంది. 22వ బయో ఏషియా సదస్సు ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరగనుంది. 50 దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 25వ తేదీ, మంగళవారం సదస్సు ప్రారంభం కానుంది. 'క్యాటలిస్ట్ ఆఫ్ చేంజ్.. ఎక్స్‌పాండింగ్ గ్లోబల్ హెల్త్ కేర్ ఫ్రాంటియర్స్' అనే నేపథ్యంతో ఈసారి సదస్సును నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో కృత్రిమ మేధ(ఏఐ)తో వచ్చిన మార్పులు, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తును నిర్దేశించే ఆవిష్కరణలు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం తదితర అంశాలను ప్రభుత్వం సదస్సు అజెండాలో చేర్చింది. ఇక, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, క్వీన్స్‌ల్యాండ్ గవర్నర్ డాక్టర్ జీనెట్ యంగ్, జీ20 షెర్పా అమితాబ్ కాంత్, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్, డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ చైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ కృష్ణ ఎల్లా, లారస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా తదితర ప్రముఖులు సదస్సులో ప్రసంగిస్తారు. కాగా, హైదరాబాద్‌లో జరగబోయే బయోఏషియా సదస్సు చరిత్రలోనే ప్రభావవంతమైన సదస్సుగా నిలుస్తుంద ని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కొత్త స్టార్టప్ కంపెనీల నుంచి బయో ఏషియా సదస్సుకు అంచనాలకు మించిన స్పందన వచ్చిందని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 24 ఫిబ్రవరి, 2025

## పరిధిలోబేకరీ గడ్డలో దర్గా సందల్ ఉత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(వాయిస్ టుడే )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోబేకరీ గడ్డలో దర్గా సందల్ ఉత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో పర్వీజ్ అఫ్జల్ ఫరీద్ యాసిన్ గఫర్ మరియు దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(వాయిస్ టుడే)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాలయ్య నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు..ఒగ్గు కళాకారుల సంగీత వాయిద్యాల మధ్య అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు.. అమ్మవారి 21వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు..ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ ప్రెసిడెంట్ నగేష్,ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్, గంగారాం,ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న, నాగరాజు, హన్మంత్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,షాకీర్,కృష్ణ యాదవ్, తాఫిక్, చోటు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి ఉద్యమ నేత గూడ ఐలయ్య గౌడ్ జాతీయ ఓబీసీ అధ్యక్షులుగా నియమాపకం అందించిన జాతీయ చైర్మన్ జ్ బి రాజు ఐఏఎస్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(వాయిస్ టుడే )** జగద్గిరిగుట్ట కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజా ఉద్యమ నేత సామాజిక కార్యకర్త వామపక్ష ఉద్యమ కార్యకర్త ప్రజా సేవకుడు సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేసిన కార్మికుల హక్కుల కోసంపేద ప్రజల పక్షాన నిలబడి రోటి కపడా మఖాన్ నినాదంతో పేదల కోసం పోరాటంలో జైలు కెళ్ళి జైలు జీవితం గడిపిన ఉద్యమ నేత తెలంగాణ సాధనలో పోరాటం నిర్వహించిన గూడ ఐలయ్య గౌడ్ జాతీయ ఓబిసి అఖిలభారత అధ్యక్షునిగా రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక చైర్మన్ రిటైర్ ఐఏఎస్ జేబీ రాజు నియమించారు ఈ సందర్భంగా గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలోని కుల గణన జరిపి కులాల వారీగా అధికారం దక్కాలని ఎస్సీ వర్గీకరణ బీసీ జనాభా రిజర్వేషన్ ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి ఐ.ఎన్. టి. యు. సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజశీను జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు భూదాల అమర్ బాబు రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు జేమ్స్ ప్రధాన కార్యదర్శి వై రాజు దళిత ఐక్యవేదిక ఎన్ వై అశోక్ జై భీమ్ సేన కన్వీనర్ ఎం ఆంజనేయులు గ మాజీ కౌన్సిలర్ మహిళా నాయకురాలు గూడవరమ్మ కాంగ్రెస్ నాయకులు ఏం జనార్ధన్ తదితరులు అభినందించారు

## లోటస్ ప్లే స్కూల్ యాన్యువల్ డే మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల మల్లారెడ్డి నగర్లో లోటస్ ప్లే స్కూల్ యాన్యువల్ డే మ్యూజికల్ నైట్ పాల్గొనడం జరిగినది. వారు ఈ ప్రోగ్రామ్ని ఇంత బాగా లిఆర్గనైజ్ చేసిన లోటస్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ శ్యామ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి ఎథిక్స్, యాక్టివిటీస్, కల్చరల్ ఆక్టివిటీస్, ఎడ్యుకేషన్తో రన్ చేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది.

## విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో సిపీఆర్ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం




**హైదరాబాద్: ఫిబ్రవరి 23బీ( వాయిస్టూడే):** విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో సి పీ ఆర్ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం బాగ్ అంబర్పేట్ సీజన్ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి సిపిఆర్పై అవగాహన ఉండాలన్నారు. కార్డియాకరస్ట్ కారణంగా శరీరంలో ఆగిపోయిన రక్తం,ఆక్సిజన్ సరఫరాను సి పి ఆర్ పునరుద్ధరిస్తుందని డాక్టర్ హరిచరణ్ తెలిపారు.కొన్ని సందర్భాల్లో ఈ సి పి ఆర్ ద్వారా ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చు అన్నారు. విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ ద్వారా విద్య ,వైద్యం విషయంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ హరిచరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ పుట్ట పాండురంగయ్య, ప్రొఫెసర్ విజయచరణ్ రాజేందర్ నల్లారి, గోవర్ధన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, గణేష్, ప్రొఫెసర్ శ్రీను నాయక్, ప్రొఫెసర్ రామకృష్ణ భాస్కర్ రెడ్డి స్థానిక నాయకులు, విద్యార్థులు, పలువులు సోషల్ వర్కర్స్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయంను తప్పించవచ్చు

### ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. రామమోహన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ : ఫిబ్రవరి 23బీ( వాయిస్ టూ డే)** వరల్డ్ క్యాన్సర్ డే-2025ను పురస్కరించుకొని డాక్టర్ టి.శేషా చారి డాక్టర్ డి. లక్ష్మీనారాయణ పేరట స్మారక ఉపన్యాసం ను హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్.ఎం ఎ.టి), హిమాయత్ నగర్లోని తమ భవనంలో నిర్వహించింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైమరీ కేర్ క్లినిక్ లలో క్యాన్సర్ను ముందుగా గుర్తించడం' అనే అంశంపై సి.ఎం. ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. హెచ్ఎంఏటి సంస్థ అధ్యక్షులు డా.కె. గోపాలకృష్ణ సభకు అధ్యక్షత వహించి వైద్యులు, వైద్య విద్యార్థులకు స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావు అసోసియేషన్ కార్యకలాపాలతో పాటు ఔట్ పేషెంట్ స్పెషాలిటీ క్లినిక్ సేవల గురించి మాట్లాడారు. ముఖ్య అతిథి ఒమేగా హాస్పిటల్కు చెందిన చీఫ్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ ప్రొఫెసర్ డా.వి.రామమోహన్ రెడ్డి క్యాన్సర్ను ముందస్తుగా గుర్తించడం మరియు క్యాన్సర్ చికిత్స, నిర్వహణ మరియు నివారణపై ప్రభావం చూపే వివిధ అంశాలపై విపులంగా ప్రసంగం చేశారు. ప్రాథమిక చికిత్సా కేంద్రాల్లో క్యాన్సర్ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్సలో మెరుగైన ఫలితాలు లభిస్తాయని చెప్పారు. కొన్ని సందర్భాల్లో రోగి కి ప్రాణాపాయం కూడా తప్పుతుందని ఆయన వివరించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు డా. సి.ఎల్. మోడీ ఛారిటబుల్ హెూమియోపతిక్ డిస్పెన్సరీ మరియు స్పెషాలిటీ క్లినిక్ల ద్వారా ఉచిత కన్సల్టేషన్ సేవలను అందిస్తున్న డాక్టర్లను సత్కరించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ అవగాహనపై దేవ్స్ హెూమియోపతి కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సాంకేతిక సలహాదారు డా.సి.వి.స్వామి, ఉపాధ్యక్షులు డా.ఎ.మాణిక్ ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ఎన్.ఎస్. రఘురామ్, హెచ్.ఎం.ఎ.టి సభ్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసి ఎరుకలను ఎస్టీ ఏ గ్రూపులో చేర్చాలి...


### తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు....



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** దారిద్ర్య రేఖకు అత్యంత దిగువున ఉన్న ఆదివాసి ఎరుకల కులస్తులను ఎస్టి ఏ గ్రూపులో చేర్చాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యంత వెనుకబాటు తనానికి గురవుతున్న ఆదివాసి ఎరుకల తెగను గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్టీ జనాభా ప్రతిపాదికన మీద కాకుండా విద్యా, ఉద్యోగ,ఆర్థిక,సామాజిక, రాజకీయంగా వెనుకబడిన ఆదివాసి ఎరుకల తెగను ఎస్టి ఏ గ్రూపులో చేర్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ ప్రభుత్వం చేపట్టాలని అప్పుడే అంటరానితనానికి గురవుతూ గ్రామాలకు దూరంగా ఉన్న ఆదివాసి ఎరుకల జాతికి న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజ్యాంగ ఫలాలు ఎస్టీ లోని కొన్ని తెగలకే అందుతున్నాయని ఎరుకల జాతికి అందకపోవడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా వెనుకబడిన ఆదివాసి ఎరుకలను అభివృద్ధి పరచవలసిన అవసరం పాలకులపై ఉందన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్కు 2 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి...

### భవనానికి ప్రభుత్వం 20 కోట్లు కేటాయించి వెంటనే నిర్మాణం చేపట్టాలి... మున్నూరు కాపు రాష్ట్ర సంఘాల ధర్నా...



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** మున్నూరు కాపు కార్పొరేషన్ కు 2 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో మున్నూరు కాపు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యంలో మున్నూరు కాపు నిరసన దీక్ష చేపట్టింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు ఎడ్ల రవి, వనమాల ప్రవీణ్ కుమార్, బండి సంజీవ్ కుమార్, చింతపండు మహేందర్, ఆరె దశరథం మాట్లాడుతూ కోకాపేట లోని మున్నూరు కాపు ఆత్మగౌరవ భవనానికి రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు కేటాయించి వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో దివ్య విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి తో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు ఉన్నారు.

## వందర్ గుట్ట తండలో శ్రీ సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి కృషి: రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట, వాయిస్ టుడే:** వందర్ గుట్ట తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం వందర్ గుట్ట తండాను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనులు సాంప్రదాయ పద్ధతిలో రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి నోచుకోలేదని, సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని వందర్ గుట్ట తండాకు చెందిన పెద్దలు తనను కలిసి విన్నవించారని తెలిపారు. తండ పెద్దల విజ్ఞప్తి మేరకు సందర్శించి దేవాలయ నిర్మాణానికి తనవంతు పాటుపడతానని హామీనిచ్చారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించడంతో తండ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు, యువకులు, గ్రామ పెద్దలు గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ రాజ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శాలువలతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వందర్ గుట్ట తండాకు చెందిన మాజీ ఎంపీటీసి లాలునాయక్, మాజీ ఉప సర్పంచ్ వచ్యానాయక్, బాలునాయక్, గణేష్ నాయక్, సురేష్ నాయక్, శ్రీను నాయక్, నర్సింహ, నీలారామ్, లక్ష్మి, వినోద్, ఫౌండేషన్ సభ్యులు గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, జె.నర్సింహనాయుడు, ఎం.సంతోష్, అశోక్, మేంగ్జీ నందుకుమార్, అధిక సంఖ్యలో గిరిజన మహిళలు, యువతులు, యువకులు, తండా పెద్దలు పాల్గొన్నారు.



# నేషనల్ స్పోర్ట్స్ కోడ్ కు అనుగుణంగా ఎన్నికల విధానాలు ఉండాలి...

**అసోసియేషన్ ఎన్నికల అవకతవకలపై చెస్ క్రీడాకారుల నిరసన..**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఇటీవల జరిగిన రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికల్లో చెస్ కు సంబంధం లేని వారిని ఎంపిక చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ లో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చెస్ క్రీడాకారులు ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజాస్వామ్య చెస్ అభివృద్ధి, హైదరాబాద్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కంది రవి, అమిత్ పాల్ సింగ్, ఎ వెంకటేశ్వరరావు, దయాభేతి, తులసి రామ్, గంగాధర్ రావు లు పాల్గొని మాట్లాడుతూ కే.ఎస్. ప్రసాద్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, ఆర్థిక అవకతవకలపై ఇప్పటికే బ్యాంకు ఎకౌంటు హైకోర్టు నిలుపదల చేసిందని వారు పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర చెస్ సంఘం పారదర్శకంగా పని చేయటం లేదని, మరో నాలుగుళ్ళు అదే పంథాలో నడపడం కోసం తప్పుడు మార్గాలను చేపట్టారని ఆరోపించారు. దేశంలో చెస్ సంఘం అవకతవకలపై తొలిసారిగా ధర్నా చేపట్టామని ఈ విషయాలన్నీ ఆలిండియా చెస్ అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సానుకూలంగా స్పందించకుంటే అంచెలంచెలుగా ప్రజాస్వామ్య రీతిలో శాంతియుతంగా పోరాటం చేస్తామని చెప్పారు. ఈ ధర్నాలో మహేందర్, నరేష్, రాజ్‌కుమార్, నారాయణరావు, సత్యనారాయణ, రాజ్‌పాల్ సింగ్,శ్రీహరి,శనత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ విగ్రహ ప్రతిష్ట....

**సమాజంలో అన్ని జాతులకు ఉపాధి మార్గాన్ని చూయించిన మహనీయుడు విశ్వకర్మ భగవాన్.... కుందారం గణేశా చారి....**



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** సమాజంలో అన్ని జాతులకు అండగా నిలబడే విధంగా అన్ని కులాలకు పరికరాలు అందించి వారికి జీవనోపాధి చేసుకోవడానికి ఉపాధి మార్గాన్ని చూయించిన మహనీయుడు విశ్వకర్మ భగవాన్ అని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. ఆదివారం ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి రామలింగేశ్వర సహిత సాయి బాబా దేవాలయం ఆవరణలో శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ భగవాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని వేములవాడ బిక్షపతి చారి, బ్రహ్మాచారి, పాండురంగ చారి కాలనీవాసులు ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ చారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యాలాల వెంకటేశం,శశిధర్, వెంకట చారి, రామచంద్ర చారి, వేములవాడ నరసింహ చారి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత చత్రపతి శివాజీ శంబాజీ మహారాజుల జీవిత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది...



**సికింద్రాబాద్/మేడిపల్లి, సుజారి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఛత్రపతి శివాజీ శంబాజీ మహారాజ్ లు హైందవ సామ్రాజ్యం కోసం, మాతృదేశం కోసం వీరోచితంగా పోరాడి దేశానికి, ధర్మానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులు అలాంటి మహనీయుల జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆర్కే యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ తెలిపారు. పీర్జాదిగూడ నుండి సుమారు 250 మంది తో రాము యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరి ఉప్పల్ లోనీ ఏషియన్ తియేటర్లో చావా మూవీ ని తిలకించారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ,శంబాజి మహారాజ్ లాంటి మహనీయుల చరిత్రను నేటి యువతరం తెలుసుకొని వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన వారు కొన్నేళ్లుగా కుట్రపూరితంగా వక్రీకరణకు గురై దేశ ధర్మ ద్రోహుల చరిత్రలను తెలుసుకుంటున్నారు. ఇప్పటికైనా యువతరం మేల్కొని చత్రపతి శివాజీ శంబాజి మహారాజుల చరిత్రలను పూర్తిగా తెలుసుకొని వారు చూపించిన పోరాటాలను, ధర్మనిష్టలను కలిగి దేశాన్ని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉంది అన్నారు. చావా లాంటి సినిమాలు భవిష్యత్తులో మరిన్ని రావాలని కోరుకుంటూ నిజాన్ని నిర్భయంగా తెలిపిన చావా సినిమా డైరెక్టర్, హీరో, హీరోయిన్లకు, నటీనటునులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గీత, నిర్వాహకులు శ్రీనివాస్ స్వామి, మహేష్, వివిధ కాలనీలో ప్రజలు, బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారు పవన్ రెడ్డి, పిఎంసి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం

**రిటైర్డ్ ఐఏఎస్ టి. చిరంజీవులు....**

**ఘనంగా తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఐదవ మహాసభ....**




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ డెలివరీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవిలు విమర్శించారు. ఆదివారం రోజు బాగ్లిగంపల్లి లోసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఐదవ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవిలు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలి కి వదిలేసిందని, కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్లు బలహీనవర్గాల నుంచి వచ్చిన వారు అయినందు వల్లే ప్రభుత్వం కార్మికుల చట్టాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ధ్వజమెత్తారు. అగ్రకులాలకు ఉపయోగపడే ఏ చట్టాలైన ఆగమేఘాల మీద అమలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ ప్రజా ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకా కార్మికుల హక్కుల కోసం అడుక్కోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కార్మికుల పాత్ర కీలకమైందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు పాలకులు కార్మికుల పక్షాన ఉంటే సమస్యలు వచ్చేవి కావని, కానీ దేశం రాష్ట్రంలో కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని విమర్శించారు. పాలన పక్షం, ప్రతిపక్షం ఉన్న సమస్యలు పరిష్కరించడంలో వెనకబడి పోయాయని గొంతెత్తి అరవడం తప్ప పరిష్కారం అవుతలేవని ఆవేదన వ్యక్తం చేశారు. వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్మాట్లాడుతూ..వినియోగదారుల నుంచి గ్యాస్ ఏజెన్సీలు రీఫిల్ డెలివరీ నిమిత్తం 30 రూపాయలు వసూలు చేస్తుందని అట్టి రూపాయల యాజమాన్యాలు డెలివరీ బాయ్ లకు చెల్లించడం లేదని, యాజమాన్యాలు కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, పనిచేసిన కార్మికులకు జీతాలు నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫామ్ ఇచ్చి కార్మిక చట్టాలు కనీస వేతన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటోలో అగ్నిమాపక యంత్రం ఏర్పాటు చేసి కార్మికులకు ఆదివారం సెలవు ఇవ్వాలని కోరారు. గ్యాస్ డెలివరీ సమయంలో ఎవరైనా కార్మికుడు మరణిస్తే 20 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు, యూనియన్ సలహాదారులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్, ఉద్యమకారుడు మంగిళిపల్లి శంకర్, బహుజన ప్రజాశక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి యునుస్, కోశాధికారి రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్, అజయ్ రెడ్డి, నర్సింగ్, రాజేష్, రాకేష్, రాజశేఖర్, రంజిత్, సుధాకర్, సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు అనిల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే నీరాపై తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలి

**నీరా కేఫ్ ను ఎత్తి వేస్తే చూస్తూ ఊరుకోం.**

**నెక్లెస్ రోడ్ లో కల్లుగీత సంఘాల నిరసన.**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.**




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** గౌడ కులస్తులు ఆత్మగౌరవంతో పాటు ఆర్థిక అభివృద్ధి చెందడానికి కుల వృత్తుల ను ప్రోత్సహించ టానికి బిఆర్ఎస్ ప్రభుత్వం 20 కోట్లతో నీరా కేఫ్ ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నీరా కేఫ్ ను ఎత్తివేయాలని చూస్తుందని, అదే జరుగితే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. నీరా కేఫ్ ను ఎత్తివేయాలని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గౌడ కల్లుగీత సంఘాల ఆధ్వర్యంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ నేతృతంలో ఆదివారం నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ వద్ద నిరసన చేపట్టారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై గౌడ సంఘాలతో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. తాడి కార్పొరేషన్ ద్వారా బిఆర్ఎస్ ప్రభుత్వం నీరా కేఫ్ ను ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని తొలగించడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే ఇక్కడ ఏర్పాటు చేసిన చేతివృత్తుల ఆకృతులను తొలగించారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు దీనిని ధారాదత్తం చేసి నీరాను విక్రయించకుండా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు దీనిని ఆదర్శంగా తీసుకొని వారి వారి రాష్ట్రాల్లో నీరా కేఫ్ లను ఏర్పాటు చేస్తూ ఉంటే ఇక్కడ మాత్రం తొలగించడం ఏమిటని నిలదీశారు. నీరా ఉత్పత్తులతో పాటు తెలంగాణ వంటకాలు విక్రయించే స్థలంలో చాట్ బండార్, ప్రైవేట్ బంకెట్ హాల్స్ నడపడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో చలో హైదరాబాద్ కు పిలుపు నిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణ గౌడ్, బిక్షపతి గౌడ్, భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ లో ఘనంగ దేవి గార్డెన్స్ రజోత్సవ వేడుకలు




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** హబ్సిగూడ దేవి గార్డెన్స్ నిర్మించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు దిలీప్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులు దిలీప్ రెడ్డి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవి అపార్ట్మెంట్ నిర్మించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. సుమారు 60 మంది కుటుంబాలు గత 25 సంవత్సరాలుగా ఎటువంటి మనస్పర్ధలు లేకుండా సోదరా భావంతో ఐక్యమత్యంగా నివసించడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యమత్యంతో నివసిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ దాస్, వైస్ ప్రెసిడెంట్ వి. భాస్కర్, జాయింట్ సెక్రెటరీ లింగమూర్తి, ట్రెజరర్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# జిమ్‌లోని ఎక్ససైజ్ పరికరాలు ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో దోహద పడతాయి

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-** శరీర దేహదారుడ్యం,మనోధైర్యం మానసిక ఉల్లాసం కోసం జిమ్ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ భాగాయత్ లో ( టర్బో జిమ్ )ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,హాజరై జిమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ భాగాయత్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఫిట్నెస్ అభివృద్ధికి ఇలాంటి సదుపాయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ యాజమాన్యం విశాల్ ,సత్యం, శ్రీనివాస్ రెడ్డి ,ఈగ సంతోష్ ముదిరాజ్ ,విప్లవ్ రెడ్డి ,యాదిరెడ్డి స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవం



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఆదివారం న్యూ బోయగూడా శ్రీ సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా గుడి పూల అలంకరణ నిలిచింది. ఉదయం సాయినాథుడికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు బొడ్డు మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా సాయిబాబా ఆశీస్సులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు పెద్ద ఎత్తున జాతర సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటామని, సాక్షాత్తు కోరిన కోరికలు తీర్చే ప్రత్యక్ష దైవంగా నిలిచిన శిరిడి సాయినాథ్ ఆశీస్సులు భక్తులపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ వర్కింగ్: అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి: కరుణాకర్ (పాండు), కోశాధికారి: సాయికృష్ణ తోపాటు ఆలయ మాజీ అధ్యక్షుడు గోపి,కమిటీ సభ్యులు జయంత్, యాదగిరి, సంతోష్, శ్యామ్, నరేష్, సి.హెచ్ యాదగిరి, మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతి రెడ్డిని సన్మానించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



**ఎల్బీనగర్, వాయిస్ టుడే:** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన రఘుపతి రెడ్డి ఆదివారం ఉదయం ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఉప్పల శ్రీనివాస్ గుప్తను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త రఘుపతి రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 24 ఫిబ్రవరి, 2025

## ఇస్తాలైఫ్ మెడికాట్రిక్స్ స్టూడియోను ప్రారంభించిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్‌పల్లి ఫిబ్రవరి 23(వాయిస్ టుడే)** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇస్తాలైఫ్ మెడికాట్రిక్స్ స్టూడియో న్యూట్రిషన్ లైఫ్ ప్రారంభోత్సవానికి డాక్టర్ కిషోర్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు విశిష్ట అతిథిగా విచ్చేసి ఇస్తాలైఫ్ మెడికాట్రిక్స్ స్టూడియోనీ రిబ్బన్ కటింగ్‌తో స్టూడియో ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులుగా కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 23(వాయిస్ టుడే)** గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులుగా ఎన్నికైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ కు శేర్లింగంపల్లి కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మరియు 124 డివిజన్ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీకి జగదీశ్వర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం అభినందనీయమని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి జగదీష్ గౌడ్ చేసే కృషికి ఎల్లప్పుడూ మహిళలు తోడుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, మధు, అనురాధ, గాయత్రి, మణమ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.

## మెథొడిస్ట్ చర్చ్ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన మాదిరి పృథ్వీరాజ్.



**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** పటాన్‌చెరు పట్టణం శాంతినగర్‌లోని మెథొడిస్ట్ చర్చ్ నిర్మాణానికి ఫౌండేషన్ రూ.1,00,000 విరాళంగా అందించింది. ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఈ నిధులను చర్చ్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, "సమాజ సేవే మా లక్ష్యం" సంకల్పంతో ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, మరియు ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నామని తెలిపారు. మతసామరస్యాన్ని గౌరవిస్తూ, సమాజానికి సేవ చేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రంజిత్, సెక్రటరీ సోలమన్, భాస్కర్, విల్సన్, జేమ్స్, విక్రాంత, జీవన్, జాన్సన్, మరియు చర్చ్ కమిటీ సభ్యులు పాల్గొని, మాదిరి పృథ్వీరాజ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్



**ఖమ్మం, ఫిబ్రవరి 23 ( వాయిస్ టుడే )**స్థానిక సూర్య హైస్కూల్లో ఆదివారం అద్వితీయమైన సైన్స్ ఎక్స్ పోను ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు సందర్శకుల ప్రసంశలు పొందింది. సూర్య హైస్కూల్ ప్రిన్సిపాల్ దేవరశెట్టి నాగేశ్వరరావు అభిరుచి మేరకు సైన్స్ పో ఆవిర్భవించింది. విద్యార్థులకు అనేక విషయాలలో జర్నల్ నాలెడ్జ్ పెంపొందించడానికి ప్రణాళికబద్ధంగా వివిధ కార్యక్రమాలతోపాటు విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై కూడా ద%-%ష్టి సారించి ఆ మేరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించిన క్రమంలో ఈ సైన్స్ ఎక్స్ పో ను కూడా హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. స్కూల్ డైరెక్టర్ కళ్యాణి, ఇన్ చార్జిలు కలియర్, రమ్య లతోపాటు సైన్స్ ఎక్స్ పో టీచర్లు నిఖత్, అష్రఫ్, రేష్మా, అనురాధా, సాజిద, శైలజ పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులందరు కలసి సుమారు 180కు పైగా ప్రాజెక్టలను రూపొందించి ఎక్స్ పోలో ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ లలో ఎక్కవగా అందరికి.. డ్రిప్ ఇరిగేషన్, మిని రోబోటిక్, షోనీ హౌజ్, బ్లైండ్ మెన్ స్టిక్, ఏటిఎం, రోడ్డు యూటర్న్, టోల్గేట్స్, చారిత్రక ప్రదేశాలు, తాజ్ మహల్, చంద్రయాన్-3, విక్రమ్ సారాబాయి స్పేస్ స్టేషన్, చాక్లెట్, బేకింగ్ మిషన్లు, ఎంమ్మార్ఐ మిషన్, సేవ్ ఎర్త్, నర్వస్ సిస్టమ్, వాటర్ లెవల్ ఇండికెటర్, ఫైర్ డిటెక్టర్, తదితర అనేక విశేషమైన ప్రాజెక్ట్ ల ప్రదర్శన చేపట్టిన విద్యార్థులకు సందర్శకులు అభినందనలు తెలిపారు. ప్రాజెక్ట్ లు ప్రదర్శించడంతోపాటు ఆయా ప్రాజెక్టుల గురించి వివరించిన తీరు కూడా అందరిని ఆకట్టుకుంది. అదే సమయంలో పాఠశాల సూర్య (సక్సెస్) హైస్కూల్ ఇటువంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవగాహన పరుస్తున్న అంశం విద్యాలోకంలో మంచి గుర్తింపుతోపాటు ఒక గౌరవాన్ని సంపాదించుకుంది. కేవలం ఫీజులు మీదనే దష్టి పెట్టే పలు పాఠశాలలు సూర్య (సక్సెస్) హైస్కూల్ ఏర్పాటు చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు మిగతా పాఠశాలల్లో కూడా స్ఫూర్తినిచ్చే విధంగా ఉందని పలువురు విద్యార్థు తల్లిదండ్రులు పెర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఈ సైన్స్ ఎక్స్ పోలో అతి చిన్న కదిలే ప్రాజెక్ట్ మైలిటిల్ చెఫ్ అని చెఫ్ డ్రస్ తో చెఫ్ సామగ్రిని డ్రెస్ మీద అలంకరించుకున్న బాలిక అందరిని ఆకర్శించింది.

## ఆసియా ఖండంలోని అత్యున్నత సమీకృత మార్కెట్

**నూతన మార్కెట్ పరిపాలన అనుమతులు మంజూరు**

**200 ఎకరాలలో 2900 కోట్లతో ఆధునిక మార్కెట్**

**రైతులకు వర్తకులకు వినియోగదారులకు సౌకర్యార్థంగా.. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్**



**అబ్దుల్లాపూర్ మెట్టు, ఫిబ్రవరి 23 వాయిస్ టుడే:** కోహెడలో నిర్మించబోయే నూతన మార్కెట్ కి త్వరలోనే పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని ఐఏఎస్ అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం, కోహెడ రెవెన్యూ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్ర మోహన్ (ఐఏఎస్) వెల్లడించారు. ఆసియా ఖండంలోనే అధునాతన సమీకృత మార్కెట్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆదేశాలతో కోహెడలో నిర్మించబోయే నూతన మార్కెట్ ప్రాంతాన్ని డైరెక్టర్ సురేంద్రమోహన్ స్వయంగా పరిశీలించారు. అనంతరం బాటసింగారంలో కొనసాగుతున్న పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలను పరిశీలించిన డైరెక్టర్ సురేంద్రమోహన్, అధికారులు, పాలకవర్గం సిబ్బందితో ప్రత్యేక భేటీ అయ్యి మార్కెట్ యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోహెడ ప్రాంతంలో నిర్మించబోయే సమీకృత మార్కెట్ ను ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్‌గా నియమితులైన కే సురేంద్రమోహన్ (ఐఏఎస్) గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి మరియు పాలకవర్గం, సంబంధిత అధికారులతో కలిసి అట్టి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది. డిపిఆర్ ప్లాన్ ప్రకారం ఎక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించాలో అట్టి ప్రాంతాన్ని చూడడం జరిగింది. అనంతరం బాటసింగారంలో నడుస్తున్న పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని పాలకవర్గం, అధికారులతో కలిసి అక్కడ చేపడుతున్న క్రయవిక్రయాలను దగ్గరుండి పరిశీలించడం జరిగింది. ఏయే ప్రాంతాల నుండి ఎలాంటి దిగుమతులు వస్తున్నాయో ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఎగుమతులు జరుగుతున్నాయో స్వయంగా వర్తకులను అడిగి తెలుసుకోవడం జరిగింది.. అదేవిధంగా మార్కెట్లోకి వచ్చే రైతులను, వినియోగదారులను కలుసుకొని వారు ఎదుర్కొనే సమస్యలను వినడం జరిగింది. అనంతరం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్ (ఐఏఎస్) మాట్లాడుతూ... ఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉన్నదని, త్వరలో ముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని. కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని తెలియజేశారు. కోహెడ మార్కెట్లో పండ్లు, పాల ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, మాంసాహార ఉత్పత్తులు, పూలు వంటి ఉత్పత్తులకు అవకాశం ఉందన్నారు. దాదాపు 200 ఎకరాలలో 2900 వందల కోట్లతో ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టబోతున్నామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ కి విచ్చేసే రైతులకు గాని వినియోగదారులకు గాని ఉత్పత్తుల అమ్ముకునే వర్తకులకు గాని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దానిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్ ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్, కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమామహేశ్వర రావు, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, రైతులు, వినియోగదారులు, వర్ధకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు సిద్ధాంతమే

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఫిబ్రవరి 23 వాయిస్ టుడే** స్థానిక గుమస్తాల సంఘ భవనంలో సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ సమీక్ష నివేదికబి 24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా బుక్స్ పై స్టడీ సర్కిల్ త్రీ టౌన్ నాయకురాలు పత్తిపాక నాగసులోచన అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ స్టడీ సర్కిల్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు సిద్ధాంతమే గొప్పదని మార్క్సిజం లేని నిజం ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని కమ్యూనిస్టు వ్యవస్థ వస్తే అసమానతలు ఏమీ ఉండవని, నేడు పెట్టుబడిదారి విధానంతో ప్రపంచం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని దీనికి ప్రత్యామ్నాయం కమ్యూ నిస్ట్ సిద్ధాంతమే ఈ ఆర్థిక సంక్షోభానికి కారణాలను కనుక్కోవడం కోసం పెట్టుబడిదారీ దేశాల పాలకులు కారల్ మార్క్స్ రాసిన దాస్ కాపిటల్ పుస్తకాలను చదువుతూ పరిష్కా రాలను వెతుకుతున్నారని తెలియజేశారు. ప్రపంచ మంతా ఆర్థిక సంక్షోభం పెరుగుతున్న కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న చైనా లాంటి దేశాలు అభివృద్ధి వైపు సాగుతున్నాయని పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నాయం మార్క్సిజమే అని వారు అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, కార్మికుల కనీస వేతనాలు అమలు కాకపోవడం,రైతులను పొట్ట కొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, జాతీయ విద్యా విధానాన్ని బలవంతంగా విద్యార్థులపై రుద్దడం, రోజురోజుకు మహిళలపై దాడులు పెరగడం ,వ్యవసాయం దెబ్బతినడం వీటన్నిటికీ మూల కారణం పాలక ప్రభుత్వాల పెట్టుబడిదారి దివాళాకోరు విధానాలు కారణమని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద భావజాలం రోజురోజుకు తారస్థాయికి చేరుతుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఏకంకావలని అందుకోసం ప్రతి ఒక్కరూ ఐక్య పోరాటాల్లోకి రావాలని సూచించారు దేశంలో పెరిగే ధరలకు మతోన్మాద దాడులను తిప్పుకొట్టాల్సిన బాధ్యత సిపిఎం పార్టీ కార్యకర్తలపై ఉందని రోజు రోజుకి విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న మతోన్మాదం భావజాలాన్ని తిప్పి కొట్టే దానికోసం పూర్తిగా అవగాహన కల్పించడానికి స్టడీ సర్కిల్ నిర్వహించి సిపిఎం క్యాడర్ని మతోన్మాద భావజాలం వైపు కొట్టకపోకుండా చైతన్యవంతం చేస్తున్నామని సందర్భంగా తెలిపారు.

## బిఆర్ఎస్ మాదిరి, కాంగ్రెస్కు కూడా అధోగతే

**నిప్పులు చేదిగిన బత్తుల సోమయ్య.**



**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే)**తెలంగాణ ప్రజల ఆకాంక్ష , ఉద్యమకారుల త్యాగాలు , బలిదానాల పునాదులపై ఏ ర్పడ్డ తెలంగాణ రాష్ట్రం .. తెలంగాణ గా ఉంటే దానిని అప్పుల తెలంగాణగా మార్చడమే కాకుండా తెలంగాణ ద్రోహులను అందలమెక్కించి , ఒక నియంతగా అప్రజా స్వామిక ధోరణిలో సాగిన. టిఆర్ఎస్ పరిపాలన ను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమకారులు , ప్రజాస్వామ్య వాదులు , సామాన్య ప్రజలు టిఆర్ఎస్కు అదో గతి పట్టించి , మేనిఫెస్టోలో పలు హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 15 మాసాలు దాటిన పూర్తిస్థాయిలో హామీల అమలుకు ప్రయత్నాలు చేయకపోవడం దారుణమన్నారు. టిఆర్ఎస్ వలె కాంగ్రెస్ పార్టీ కూడా కాలయాపనతో హామీల అమలుపట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే టిఆర్ఎస్ పల్లె కాంగ్రెస్ పార్టీ కూడా అధోగతి పాలు కావడం ఖాయం అన్నారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఎంతో కృషి చేస్తే .... నేడు ఆ హామీలు అమలు కోసం యాచించాల్సిన పరిస్థితిని కల్పించడం అంటే ఎంతటి నిర్లక్ష్యం ? కేవలం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పచ్చ జెండా ఉప్పటం వెనుక దశాబ్దాలుగా కొనసాగిన ఉద్యమాలు, పోరాటాలు ,కొన్ని వందల మంది ఆత్మబలిదానాలు ,కోట్లాదిమంది ఆకాంక్షలు... ఉన్నాయనే విషయం ను విషయమును విస్మరిస్తే అది ఓటమికి కారణమవుతున్న అంశాన్ని టిఆర్ఎస్ ఉదంతం స్పష్టం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దాని నుండి గుణపాఠం నెరువ క పోవడం.... ఆత్మహత్య సదృశ్యానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానంతో సహా తెలంగాణ ముఖ్యమంత్రి , మంత్రులు గత ఎన్నికలలో తమ మేనిఫెస్టోలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఏంటని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. ఇప్పటికీ సమయం మించి పోలేదని ... తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఇస్తామన్న 250 గజాల స్థలాలను , పెన్షన్లను పంపిణీ చేసేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు , అదేవిధంగా దీనిపై టైం బాండ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు , త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి విజయతీరాలు చేరవేయాలంటే ఉద్యమకారులతోపాటు ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం సాగిన దానికి కారణం కేవలం భౌతిక తెలంగాణ మాత్రం కాదని అది ఒక సామాజిక తెలంగాణ కల. ఆ సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసమే సకలజనులు ఉద్యమంలో పాలుపంచుకున్నారని ఉద్యమ ఫలితాలు కూడా వారికి దక్కాలని , తెలంగాణ ద్రోహులకు ఎంత మాత్రం కాదని తెలిపారు. టిఆర్ఎస్ వలె కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వెళ్తే ...తగ్గిన ఫలితం అనుభవించక తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు బి అమలు అంశంపై గత 15 మాసాలుగా ఎలాంటి కార్యాచరణ ప్రారంభించకపోవడంపై తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ... ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ ఉద్యమకారులు శ్రీకారం చుట్టే పరిస్థితిని కల్పించక పోవడమే కాంగ్రెస్ పార్టీకి మంచిదని హితవు పలికారు.

## టీచర్స్ ఎం.ఎల్.సి ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ

**మధిర, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే)** ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్, ఖమ్మం నల్గొండ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ పులి సరోత్తం రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు మధిరలో ఉపాధ్యాయులు ను కలిసి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ నాయకులు అభ్యర్థించటం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ లో గత ప్రభుత్వం మరియు ఇప్పుడున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ 317 జీవో విషయంలో ప్రభుత్వం ఉపాధ్యాయులును ఆందోళన కు గురిచేశారు సమస్యలు పై పెద్దఎత్తున పోరాటం చేసినది భారతీయ జనతా పార్టీ ఒక్కటే అని ఈ సందర్భంగా అన్నారు.ఇప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు పట్ల పరిష్కరించటం లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది .శాసన మండలికి సరోత్తం రెడ్డి గారు ఎన్నికైతే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం జరుగుతుంది అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్, పాపట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, బీజేపీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీహరి, మన్ని బాద్ జిల్లా కన్వీనర్ మర్శకట్ల స్వర్ణకార, పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ, దాసరి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్రా యాత్రికుల సదస్సు



**ఖమ్మం, ఫిబ్రవరి 23 ( వాయిస్ టుడే)** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేక రంజాన్ గ్రూప్ ఉమ్రా యాత్రకోసం మార్చి 2న ప్రయాణం కానున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 24న నేడు ఉర్దూ ఘర్ షాదీఖానాలో ఉమ్రా యాత్రికులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్, హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ బాధ్యులు హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహమ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్రా యాత్ర చేసే సందర్భంగా యాత్రికుల బాధ్యతలు, కర్తవ్యాలు, ప్రార్థనలు తదితర అంశాలపై నిర్వహించనున్న ఈ అవగాహన సదస్సుకు జమియత్ ఉలేమా ఏ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మౌలాన మహమ్మద్ సయిద్ అహమ్మద్ ఖాస్మీ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మౌలాన ఖాజా నజీరుద్దీన్ సహబ్ హాజరవుతున్నారని జవ్వాద్ తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్




**ఖమ్మం, ఫిబ్రవరి 23 వాయిస్ టుడే** దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలు మార్చి 10 నుంచి 12 వరకు -వేములవాడలో జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్కుమార్ కోరారు. ఈ సమావేశాల్లో దళిత హక్కులపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం జిల్లా కన్వీనర్ వెంగళ ఆనందరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో -మారుపాక అనిల్కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటి వరకు బడ్జెట్లో దళితులకు కేటాయిస్తున్న అంకెల్లో మార్పులు వస్తున్నాయి కాని అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. దళితులకు కేటాయించిన బడ్జెట్లో సగం కూడా ఖర్చు చేయడం లేదని సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంకెలు పెంచితే దళితులకు ఉపయోగం జరగదని కేటాయించిన నిధులు ఖర్చు చేస్తేనే ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి దళితులకు కేటాయించిన నిధులను ఖర్చు చేయాలన్నారు. చెవేళ్ల డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల కక్ష పూరిత వైఖరితో వ్యవహరిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులకు రక్షణ లేదని అనిల్ కుమార్ ఆరోపించారు. ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ -నాయకులు యోబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ వికాసానికి సాహిత్యం దోహదం

దాస్యం సేనాధిపతి.. కవులకు అవార్డుల ప్రదానం



**ఖమ్మం, ఫిబ్రవరి 23 ( వాయిస్ టుడే )** సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, య్నర్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి పరిశీలించిన కవ్వంపల్లి



**కరీంనగర్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే):** రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ లో పాల్గొననున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితర నాయకులతో కలిసి సీఎం సభ జరిగే ఎస్సారార్ కళాశాల మైదానానికి వెళ్లి సభ ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. సభావేదిక,వేదికపై ఆశీనులయ్యే అతిథులకు ఆసనాల ఏర్పాటు, సభకు విచ్చేసే పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా కుర్చీలు, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అందరూ ఆసాంతం వినేలా మోరాయింపులు లేని మంచి మైక్ సెట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

# కరీంనగర్‌కు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి..

పొన్నంకు బండి సంజయ్ ని విమర్శించే స్థాయి లేదు.. మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే):** మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ చేయాలనే ఆలోచనతో తప్పా సందర్భం లేకుండా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు చేయడం విడ్డూరం.బండి సంజయ్ ఆరు సంవత్సరాల్లో కరీంనగర్ జిల్లాలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశారో స్పష్టం చేయాలనడం హాస్యాస్పదం. బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులు తెచ్చిన నిధులు చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం.2019 లో ఎంపీగా గెలిచిన నుండి బండి సంజయ్ కుమార్ ఈ రోజు వరకు కొన్ని వందల కోట్ల సిఆర్ఎఫ్ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వేసిన రోడ్లే నిదర్శనం. దాదాపు 350 కోట్ల పై చిలుకు నిధులు తెచ్చి గ్రామాల రూపురేఖలు మార్చి ఘనత సంజయ్ ది. కరీంనగర్ లో 428 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిన స్మార్ట్ సిటి అభివృద్ధి పనులే చేసిన అభివృద్ధికి సాక్షం. అవి ప్రజలకు కళ్ళ ముందు కనబడుతున్నాయి. ఏ రోడ్డు చూసినా బండి సంజయ్ కనిపిస్తున్నరు. అభివృద్ధి జరిగిన ఏ ప్రాంతం చూసినా సంజయ్ కుమార్ గుర్తుకొస్తున్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రజలు ప్రతి రోజు తాగుతున్న నీరు అమృత్ 1లో కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చిన నిధులే. ఆ నిధులతోనే నగర వ్యాప్తంగా ప్రజల దాహం తీరుతుంది. మళ్లీ విలీన గ్రామాల ప్రజలకు కూడ ప్రతి రోజు నీరు ఇవ్వాలనే అమృత్ 2 కింద 147 కోట్లు నిధులు తెచ్చి పనులు కొనసాగిస్తున్నారు.ప్రజలు త్రాగే నీరులో కూడ బండి సంజయ్ కనిపిస్తున్నరు. గత 20 సంవత్సరాలుగా ఏ నాయకుడు పట్టించుకోని తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కు 160 కోట్లు తెచ్చి నిర్మాణం చేస్తున్నరు అందులో కూడ ప్రజలకు బండి సంజయ్ కుమార్ కనిపిస్తున్నరు. కరీంనగర్ చుట్టు ప్రక్కల జరుగుతున్న నేషనల్ హైవే రోడ్లలో కూడ బండి సంజయ్ కనిపిస్తున్నరు. ఇవన్ని అభివృద్ధి పనులు, తెచ్చిన నిధులు పొన్నం ప్రభాకర్ కు కనబడపోతే, వారు పరిక్షలు చేస్కోవాల్సిన అవసరం ఉంది. గత 15 మాసాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చిన నుండి ఒక్క రూపాయి అయినా నిధులు తీస్కొచ్చిన చరిత్ర మీకు ఉందా అని ప్రశ్నించారు. ఎలాంటి నిధుల తీస్కరాని మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్న బండి సంజయ్ ని విమర్శించడం ఎంత వరకు సమంజసం. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో 65 చోట్ల సీఎం అస్యూరెన్స్ నిధుల నుండి చేపట్టిన పనులు నిలిచిపోయి 15 నెలలు అవుతున్నా... మీకు పట్టింపు లేదా.ప్రభుత్వం నుండి రావాల్సిన సీఎం అస్యూరెన్స్ నిధులు తీస్కరాకుండ, ఆగిపోయిన పనులు చేయించడం చేతకాని మంత్రి మీరు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి రావాడానికి కారణం మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసమర్థత కాదా...? కేంద్ర ప్రభుత్వం 14,15 ఫైనాన్స్ నిధులు చేస్తే మీ ప్రభుత్వం వాడుకొని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోతే లబోదిబో మనడం వాస్తవం కాదా..? ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల్లో ఓటు అడిగే హక్కు కేవలం భారతీయ జనతా పార్టీకే ఉంది. అభివృద్ధి చేసినం. ప్రజా క్షేత్రంలో ఓట్లు అడుగుతున్నాం. నిరుద్యోగులు,ఉద్యోగుల పక్షాణ పోరాటం చేసింది బండి సంజయ్. సమస్యల పై పోరాటం చేసి జైలుకు పోయింది బండి సంజయ్. ప్రజల కోసం బండి సంజయ్ చేసిన ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నయ్.15 మాసాల మీ ప్రభుత్వం లో పొన్నం ప్రభాకర్ మీరు ఎం చేశారో ప్రజలకు చెప్పాలి. అందరిని మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజాం. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ బృతి ఇస్తామని వారిని, మహిళలకు 2500 ఇస్తామని వీరిని మోసం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ కాదా...? వృద్దాప్య పెన్షన్ 4 వేలు ఇస్తామని వృద్దులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ది కాదా...? పొన్నం ప్రభాకర్ మీరు పూర్తి స్థాయిలో చేసిన రెండు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పండి దమ్ముంటే, కరీంనగర్ జిల్లాకు మీరి చేసిన అభివృద్ధి ఎంటో చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేస్తున్నా. కరీంనగర్ జిల్లాకు ఏం నిధులు తెచ్చారో స్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఎలాంటి నిధులు ఇవ్వని చేతకాని ప్రభుత్వం లో మంత్రిగా కొనసాగుతున్న వ్యక్తి మీరు.మీరు బండి సంజయ్ ను విమర్శించడం చాలా దుర్మార్గం.మీ మాటలు విన్న ప్రజలు ముక్కున వేలు వేస్కుంటున్నరు. అది గమనించండి ముందు. మీకు దమ్ముంటే నగరపాలక సంస్థకు కరీంనగర్ జిల్లా అభివృద్ధి కి ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేసి విమర్శలు చేయండి. ఎక్కడ సర్వేలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవరని సర్వేలు చెబుతుంటే ఫ్రెస్టేషన్ లో పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ పై చౌకబారు విమర్శలు చేస్తున్నరు.మీకు మీ పార్టీకి ఓట్లు అడిగే ఎలాంటి హక్కులు లేదు.మత రాజకీయాలు చేసే ఉద్దేశం భారతీయ జనతా పార్టీకి లేదు. ఏమన్న అంటే మీరు మతం, వర్గం అంటు మాట్లాడుతున్నరు.మత రాజకీయాలు చేసే పార్టీతో అండకాగుతుంది మీరు. మత రాజకీయాలు చేసే అవసరం బండి సంజయ్ కి లేదు.ఇవన్ని కూడ కరీంనగర్ నగర ప్రజలు గమనిస్తున్నరు.బండి సంజయ్ మీద విమర్శలు చేసి ప్రజలను తప్పుద్రోవ పట్టించాలను కుంటే నమ్మే పరిస్తితిలో లేరు గమనించాలి.రాష్ట్ర ప్రభుత్వం మీద పోరాటం చేస్తూనే కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెస్తున్న నాయకులు బండి సంజయ్ అని,పొన్నం ప్రభాకర్ సంజయ్ పై చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలి అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**కరీంనగర్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే):** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలతో కలిసి పత్రిక విలేకరుల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల జనాభా ఆధారంగా వనరుల కేటాయింపు చేస్తుంది అన్నారు. రిజర్వేషన్లు కల్పించాలని.బీసీలకు అభివృద్ధి సంక్షేమం ముఖ్యం. అందుకే కుల గణన సర్వే ఆధారంగా బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్నాము. రాజ్యాంగ సవరణ చేసి బిసిలకు న్యాయం చేస్తారా చేయరా అని బిజెపిని ప్రశ్నించారు.బిసి అభివృద్ధి కోసం కంకణం కట్టుకుని శ్రమిస్తున్న కాంగ్రెస్ ను బద్నాం చేసే కుట్రలు బిజెపి చేస్తోంది ఎస్సీ వర్గీకరణ కు కట్టుబడి కాంగ్రెస్ ఉంది,సామాజిక ఆర్థిక రాజకీయ పరమైన ఆలోచనతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం బిజెపి చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధికి బాసటగా నిలిచి పొట్ట బదులు అండగా నిలవాలి. పది సంవత్సరాలపాటు నిరుద్యోగ సోదరులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మాకు ఉద్యోగాలు వస్తాయి పడిగాపులు కాసిన ఫలితం లేకుండా పోయింది పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరంగా చైర్మన్ నియామకం చేసుకొని అధికారులను చేసుకుని ప్రణాళిక బద్ధంగా చేసి పబ్లిక్ స్కూల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలను చేపట్టాం 56000 కల్పించారు నిరుద్యోగ సమస్యను పారద్రోలి,యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. టిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఉద్యోగాల కల్పనపై ఏనాడు ప్రశ్నించలేదు టిఆర్ఎస్ పార్టీ బిజెపి,పార్టీ చేతలు పట్టుకొని నడిచాయి. యువతపై ఏనాడు చిత్తశుద్ధి చూపలేదు. బిజెపి పార్టీ రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ప్రతి ఏడాదికి చేస్తామన్నారు విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మందికి వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు ఉద్యోగాల కార్యవర్గ జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టింది ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నాం,పండుగలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ట్రాన్స్ఫర్లు ప్రమోషన్లు సంబంధించిన అనేక సంబంధించిన అనేక అంశాలను పరిష్కరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగస్తుల డిజైన్ పెండింగ్లో ఉన్నటువంటి వాటిని అమలు గత ప్రభుత్వం గాడి తప్పిన పాలనతో ఉద్యోగాల ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించింది జిఓ ఎంఎస్ 317 ద్వారా తీసుకురావడానికి రూంలో విభజనకు సంబంధించిన రాష్ట్రపతి ఉత్తర్వులు విభజన చేస్తూ స్థానికత విషయంలో రాష్ట్రీయపరమైనటువంటి ఆలోచనతో ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఓ మంత్రిత్వ శాఖ ద్వారా వారు అక్కడ పూర్తిస్థాయిలో దాన్ని ఆమోదం చేసి రాష్ట్రపతికి పంపించడం జరిగింది. బిజెపి ఎప్పుడు 317 ద్వారా పోరాటం చేస్తావని అంటుంది. 317 జివో బిజెపి పార్టీ చేసిన విఫలమైన ఆమోదం ద్వారా ఆశాస్త్రయపరమైన ఆలోచన ద్వారా తీసుకురావడం జరిగింది. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు బిజెపి పరిస్థితి తయారయింది,సీఎం ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో 317 జీవోకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న వెసులుబాటును పరిశీలించేలా మా అడ్వకేట్ జనరల్ తోటి అధికారులతో సంప్రదించి మనకున్న పరిధిలో జీవో ఎంఎస్ 317 నివాసులకు ఎంతవరకు న్యాయం చేయొచ్చు అనే అంశాన్ని పరిశీలిస్తున్నాము, భార్యాభర్తలకు సంబంధించిన స్పౌస్ కేసులు అంశంలో హెల్త్ ప్లాన్ విషయంలో మ్యూచువల్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వాటికి ప్రభుత్వానికి వయసులో బాటు ఉన్నంతవరకు 317 గురైన వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ పది రోజులకే మెగా డిఎస్సి నిర్వహించాము. గత పదివేల పాటు టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ విషయంలో నిద్రపోయి బిజెపి పార్టీ అంశాన్ని మరిచిపోయి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడగానే ప్రశ్నించడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మనవి చేశారు, పదివేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రూప్ పరీక్షలు నిర్వహించాలని బిజెపి ప్రభుత్వం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు, రాబోయే కాలమంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది భవిష్యత్తులో గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ పరీక్షలను నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పిస్తే ఈ పరీక్షలను నిర్వహించద్దని బిఆర్ఎస్ బిజెపిలో కపటనాటకాలు ఆడాయి,కాంగ్రెస్ పార్టీ లక్ష్యమే గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ పరీక్షలు నిర్వహించాలి యువత పట్టబద్రులంతా అధికారులు కావాలని సంకల్పిస్తున్నాం, త్వరలో వందలాది మంది పట్టబద్రులు గ్రూప్ వన్ ఆఫీసర్లు కాబోతున్నారు. గత 15లో పాటు పట్టబద్రులకు ఉద్యోగాల కల్పన లేక టిఆర్ఎస్ హయాంలో నిరుత్సాహమే మిగిలింది. ఒక సంవత్సరంలోనే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి నాంది పలకడం జరిగింది అన్నారు. పట్టబద్రులంతా రాష్ట్ర ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా నిలిచి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు వొడితెల ప్రణవ్ బాబు, కేకే మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లె మోహన్, సంగీతం శ్రీనివాస్, ఎండి తాజుద్దీన్, సమ్మద్ నవాబ్, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా తప్సీ గాంధీ, బజ్జూరి దయాకర్ లు నియామకం



**సూర్యాపేట ,ఫిబ్రవరి. 23( వాయిస్ టుడే ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా సూర్యాపేటకు చెందిన వ్యాపారవేత్తలు తప్సీ గాంధీ బజ్జూరి దయాకర్ లు నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి పేరూరు అశోక్, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్,మాజీ అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు మాజీ ప్రధాన కార్యదర్శి బండారు రాజా కోదాడ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావును మెడిక్యూర్ హాస్పటల్ కి వెళ్లి పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పరామర్శించారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 24 ఫిబ్రవరి, 2025

## పిల్లలమర్రి శివరాత్రి వేడుకలకు మాజీమంత్రి జగదీష్ రెడ్డిని ఆహ్వానించిన శివాలయకమిటి చైర్మన్



**సూర్యాపేట ,ఫిబ్రవరి. 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రక శివాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలు, శివ పార్వతుల కల్యాణ మహోత్సవానికి మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి దంపతులు హాజరు కావాలని ఆదివారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ఆలయకమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి ఆహ్వానం అందించారు. ఆయన వెంట రాపర్తి మహేష్ కుమార్, జెర్రిపోతుల బిక్షం, దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.

## గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తదానం 8 వ సారి రక్తదానం చేసిన అంకం బాలకిషన్..



**కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 23**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో టేక్రియాల్ గ్రామానికి చెందిన లక్ష్మీ కి గుండె ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 8వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతములో గర్భిణీ మహిళలకు,తలసేమియా చిన్నారుల కోసం రక్తదాత బాలకిషన్ రక్తదానం చేయడం జరిగిందనీ,నిస్వార్ధ సేవలు రక్తదాతలని అని అన్నారు. సకాలంలో రక్తాన్ని అందజేసిన బాలకిషన్ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

## తప్పుడు ఫిర్యాదుతో ప్రైవేట్ అధ్యాపకుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తొలగింపు...

### తుది జాబితాలో ఉన్నవారి ఓట్లను యధావిధిగా ఉంచాలి...

### తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు..



**కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 23** మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తుది జాబితాలో ఉన్న ప్రైవేటు కళాశాలల అధ్యాపకులు ఉపాధ్యాయుల పేర్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదును కరీంనగర్ ఎలక్ట్రోలర్ అధికారికి ఉద్దేశపూర్వకంగానే ఫిర్యాదు చేయడం జరిగిందని దీనివలన 350 మంది గా తుది జాబితాలో ఉన్న టీచర్ ఎమ్మెల్సీ ఓటు కలిగిన ఉపాధ్యాయులు,అధ్యాపకులు అమూల్యమైన ఓటు హక్కును కోల్పోవడం జరిగిందని అన్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా అధ్యాపకులు ఉపాధ్యాయులు ఓటు హక్కును కోల్పోయారని,తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై విచారణ చేపట్టాలని,ఓటు కలిగిన వారికి కనీసమైన సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా తొలగించడం సరికాదని దీనిపైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## జంగంపల్లిలో మట్టి స్నానాలు.. ఇంతకీ ఇలా ఎందుకు చేశారంటే..?



**కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 23**చర్మ రోగాలు, సహజ చర్మ సౌందర్యం కోసం మట్టి స్నానాలు ఎంతో దోహదపడతాయని యోగా గురువు రాంరెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భిక్కనూరు మండలం జంగంపల్లి పెద్ద చెరువులో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 120 మంది సభ్యులు మట్టి స్నానాలు చేశారు. పుట్ట మట్టి, వివిధ ప్రకృతి సహజ మైన పదార్థాలతో తయారుచేసిన మట్టిని ఒంటినిండా పూసుకొని స్నానం చేయడం వలన అనేక రకాల చర్మ సంబంధిత రోగాలు నయమవుతాయని పేర్కొన్నారు. సోరియాసిస్, తెల్ల మచ్చలు, వంటి చర్మ రోగాలు ఈ విధంగా స్నానం చేయడం వలన నయమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పెట్టిగాడి అంజయ్య, అంతి రెడ్డి, రఘు కుమార్, అనిల్ రెడ్డి, సిద్దా గౌడ్, ఎల్లయ్య, లక్ష్మీపతి యాదవ్, నరేష్, గంగారెడ్డి, గురు చరణ్ తదితరు సభ్యులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

### ప్రజా సంఘాల పట్టభద్రులకు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి.



కరీంనగర్, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే): కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పట్టబద్రులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వివిధ ప్రజా సంఘాలలో పనిచేస్తున్న పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ పట్టభద్రులను నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి నిరంతరం కృషి చేయడంతో పాటు నిరుద్యోగ నిర్మూలన కోసం, అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యో గుల సమస్యల సాధన కోసం పూర్తిస్థాయిలో అవగాహన ఉండి ప్రభుత్వంతో మాట్లాడే చొరవ ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని అన్నారు. సమస్యలపై అవగాహన లేని ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని,బిజెపి ఇతర పార్టీల అభ్యర్థులు ఎన్నికలప్పుడు మాత్రమే కనబడు తారని, ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్ని అడ్డదారులైన తొక్కుతారని అలాంటి వారిని ఓడించాలని,సిపిఐ మద్దతు తో కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడమే లక్ష్యంగా సిపిఐ శ్రేణులతో పాటు ప్రజాసంఘాల వారంతా పట్టుదలతో పని చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా స్థానికుడనైన నన్ను నమ్మి పట్టబద్రల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని సమస్యల పరిష్కారించడంలో ముందుంటానని అన్నారు. నాపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అవి నిరాదరణ మైనవని,గత 30 సంవత్సరాలుగా లక్షలాదిమంది విద్యార్థులకు విద్యా బోధనలు అందించడంతోపాటు వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత తనదని, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నాపై నమ్మకంతో పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల కోసం నిరుద్యోగుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం కలుగుతుందని, సిపిఐ,సిపిఎం పార్టీలతో పాటు ఆయా ప్రజాసంఘాలలోని పట్టభద్రులంతా తనను గెలిపిం చాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, ఏ.ఐ.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు,కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్, అందె చిన్న స్వామి,ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్య దర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్,ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి కనకం సాగర్, కేశబోయిన రాము, నాయ కులు శ్యామ్, వినయ్, స్వప్న, మానస, రజిత, లక్ష్మీ,సుజాత, మాధురి, సురేష్, కిరణ్, అజయ్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** అడవిదేవులపల్లి మండల కొత్తనందికొండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ బాలు నాయక్ 55 సంవత్సరాలు అనారోగ్యముతో బాదపడుతూ శనివారం సాయంత్రం స్వర్గస్తులయినారు ఈ రోజు దహన సంస్కారాలు గ్రామములో జరిగింది. కాగా టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ స్వగృహమునకు వెళ్ళి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ సందర్భంగా రమావత్ బాలు మృతి అడవిదేవులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఉద్ఘాటించారు గ్రామములో చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తదుపరి బాలు అంతిమ యాత్రలో పాల్గొని పాడెను మోశారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, అంగోతు హాతీరాం నాయక్, ఎండి. షోయబ్ ఖాన్, తీరంశెట్టి కోటేశ్వర రావు, కుర్ర సేవ్య నాయక్, కుర్రా శ్రీను నాయక్, ముత్యాలు, స్వామి నాయక్,కుర్ర కాంతి కృష్ణకాంత్ నాయక్, పకిర నాయక్, రఫీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, చిన్న నాయక్, రామకోటి నాయక్, ముని, బాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జరగబోయే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్



**వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 24 హుస్నాబాద్ ప్రతినిధి:** సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రేపు జరగబోయే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు, సోమవారం 24.02.2025 నాడు హుస్నాబాద్ పట్టణం శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో మల్లె చెట్టు చౌరస్తాలో జరిగే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న పులి ప్రసన్న హరికృష్ణ గారు రావడం జరుగుతుంది. పట్టభద్రుల ఆశాజ్యోతి, నిరుద్యోగుల, ఉద్యోగుల ప్రైవేటు విద్యారంగంలోని హక్కుల గురించి కొట్లాడే ఒక ప్రశ్నించే గొంతుక రేపు సాయంత్రం నాలుగు గంటలకు హుస్నాబాద్ కు రావడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, వేలేరు మండలం కు సంబంధించి పట్టభద్రులు పెద్ద ఎత్తున కదలి రావాలని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులి ప్రసన్న హరి కృష్ణ గారిని ఆశీర్వదించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలు నియోజకవర్గ పట్టభద్రులను కోరడం జరుగుతుంది. ఈ సభను మనందరం కలిసి ఐకమత్యంగా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకులు కోహెడ కొమురయ్య, బీఎస్పీ పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, ప్రోగ్రాం కన్వీనర్ తాళ్ల పెల్లి వెంకటేష్, వేల్పుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందెం రాయుళ్లపై దాడి.. ఆరుగురి అరెస్టు



**పాలేరు, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే):** పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం శివారు ప్రాంతం చింతకాయల ఆంజనేయులుకు చెందిన మామిడి తోటలో కోళ్ల పందెం నిర్వహిస్తున్న వారిపై ఆదివారం తిరుమలాయ పాలెం పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసుల రాకను గమనించి ఒకరు పరారీ అయ్యారు.కాగా ఒక కోడిని,3 బైక్ లు, 5 సెల్ ఫోన్లు, 1020/-రూ " నగదును సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తిరుమలాయ పాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలి



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23,(వాయిస్ టుడే):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ట్రస్మా ప్రయివేట్, పాఠశాలల సంఘం రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు కొత్తకొండలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే బోధన బోధనేతర సిబ్బంది సమస్యల కోసం పోరాడే వ్యక్తి, ఎన్ఐఓఎస్ ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష మందికి పైగా డిస్టెన్సులో డిప్లొమా ఇన్ ఎల్మెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడానికి కారకుడు యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. మేధావులు, విద్యావంతులకు, పట్టభద్రులు, నిరుద్యోగులు అందరూ ఫిబ్రవరి 27 వ, తేదీ రోజు జరిగే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో పాల్గొని యాదగిరి శేఖర్ రావు (సీరియల్ నెంబర్.47) కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు బేరే యాదగిరి, కొండబత్తిని రాజేశం, పెగడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నికిత రెడ్డి,రాకేష్ రెడ్డిలను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల, సండ్ర, దయాకర్ రెడ్డి



**పాలేరు, ఫిబ్రవరి 23,(వాయిస్ టుడే):** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల నాయకులు బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి, రమాదేవి కుమార్తె నికిత రెడ్డి, కేసముద్రం మండలం, గ్రామ నివాసి కోయగూరి యాకుబ్ రెడ్డి,నీరజ కుమారులు రాకేష్ రెడ్డి వివాహ వేడుకలు ఆదివారం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణ పురంలోని టిసీవీ రెడ్డి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ నంబూరి దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్వర్ణ కుమారి,బీరెడ్డి నాగచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ లు భానోత్ శ్రీనివాస్ నాయక్, యాడవెల్లి ముత్తయ్య, బోడ మంగీలాల్, జుకూరి గోపాల్ రావు, రామసహాయం వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు మాదాసు ఉపేందర్,భారీ వీరభద్రం,బాల కృష్ణారెడ్డి,బజ్జూరి వెంకటరెడ్డి, మోదుగు వీరభద్రం, ముదిరెడ్డి కేశవరెడ్డి, భానోత్ పీర్యా నాయక్, సత్యం నాయక్, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, అధికారులు,పత్రికా విలేకరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

## సమన్వయంతో నీటి ఎద్దడిని నివారించాలి



**పాలేరు, ఫిబ్రవరి 23(వాయిస్ టుడే)** నియోజకవర్గంలోని నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 కింద సాగులో ఉన్న వరి పొలాల రైతులు సమన్వయంతో నీటి ఎద్దడిని నివారించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి రామడుగు వాణి కోరారు. ఆదివారం నరసింహుళ గూడెం పేస్ 2 కింద ఉన్న పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రాంతంలో అక్కడక్కడ నీటి ఎద్దడి ఉన్న కారణంగా రైతులందరు సాగునీటిని వృధా చేయవద్దని, రెండు, మూడు రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్ 2 మరమ్మతులు పూర్తవుతాయని సమాచారం ఉందని రైతులు నీటిని అవసరానికి తగినట్టుగా వాడుకోవాలని, సూచించారు. సాగు నీటికి ఇబ్బంది ఉండబోదని తెలియజేశారు. నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులందరికీ నీటి విడుదల ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాలకు ఆదర్శం చత్రపతి శివాజీ..!

**బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..!**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య..!**



**వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 23 బోడుప్పల్ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 314వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.అదేవిధంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ, నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేసే మహా చక్రవర్తి చత్రపతి శివాజీ ఆయన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలు బహుజన సామ్రాజ్యం కోసం కృషి చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కీసరగుట్ట దేవాలయం డైరెక్టర్ రాపోలు తెలంగాణ రాష్ట్ర భూ సంరక్షణ సమితి అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ నాయకులు మందుల సూర్య కిరణ్,రాపోలు శ్రీరాములు,మైసగల జానీ కుమార్,గరుగుల యాకయ్య,ఏ రాజేష్,యేసు రాజు,వై శ్రీనివాస్,టిల్లు తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యమకారులకు న్యాయం చేయాలి: బత్తుల సోమయ్య

**పాలేరు, ఫిబ్రవరి 23 (వాయిస్ టుడే )..**తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఉద్యమకారుల త్యాగాలు , బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు అండగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య కోరారు. ఆదివారం నియోజకవర్గం లోని కూసుమంచి ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో ఉద్యమకారుల జేఏసీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉండే తెలంగాణ ను అప్పుల తెలంగాణగా మార్చడమే కాకుండా తెలంగాణ ద్రోహులను అందలమెక్కించి , ఒక నియంతగా అప్రజాస్వామిక ధోరణిలో మాజీ సీఎం కేసీఆర్, టిఆర్ఎస్ పరిపాలన కొనసాగిందని తెలిపారు. తెలంగాణ ను వ్యతిరేకించిన వారిని పక్కనేసుకుని, పదవులిచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాస్వామ్యకవాదులను మర్చిపోయారని విమర్శించారు. సామాన్య ప్రజలు టిఆర్ఎస్ కు అదో గతి పట్టించిన పరిస్థితి తెలంగాణ లోనే ఉందన్నారు. మేనిఫెస్టోలో పలు హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 15 మాసాలు దాటిన పూర్తిస్థాయిలో హామీల అమలుకు ప్రయత్నాలు చేయకపోవడం దారుణమని ఆగ్రహించారు. టిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కాలయాపనతో హామీల అమలుపట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే టిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కూడా అధోగతి పాలు కావడం ఖాయమని జోష్యం చెప్పారు.గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఎంతో కృషి చేశారని, నాడు కాంగ్రెస్ పార్టీ, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటామని హామినిచ్చారని, ఆ హామీలు అమలు కోసం ఉద్యమకారులు యాచించాల్సిన పరిస్థితిని కల్పించోద్దని విన్నవించారు. దశాబ్దాలుగా కొనసాగిన ఉద్యమాలు, పోరాటాలు ,కొన్ని వందల మంది ఆత్మబలిదానాలు ,కోట్లాదిమంది ఆకాంక్షలు ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఆ



ఉద్యమం చేసిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానంతో సహా తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు గత ఎన్నికలలో తమ మేనిఫెస్టోలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.ఇప్పటికీ సమయం మించి పోలేదని ... తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఇస్తామన్న 250 గజాల స్థలాలను , పెన్షన్లను పంపిణీ చేసేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు, అదేవిధంగా దీనిపై టైం బాండ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి విజయతీరాలు చేరవేయాలంటే ఉద్యమకారులతోపాటు ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం సాగిన దానికి కారణం కేవలం భౌతిక తెలంగాణ మాత్రం కాదని అది ఒక సామాజిక తెలంగాణ కుల, సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసమే సకలజనులు ఉద్యమంలో పాలుపంచుకున్నారని, ఉద్యమ ఫలితాలు కూడా వారికి దక్కాలని , తెలంగాణ ద్రోహులకు ఎంత మాత్రం కాదని తెలిపారు. టిఆర్ఎస్ తరహాలో కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వెళ్తే ...తగ్గిన ఫలితం అనుభవించక తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు అంశంపై గత 15 మాసాలుగా ఎలాంటి కార్యాచరణ ప్రారంభించకపోవడంపై తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ... ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ ఉద్యమకారులు శ్రీకారం చుట్టే పరిస్థితిని కల్పించక పోవడమే కాంగ్రెస్ పార్టీకి మంచిదని హితవు పలికారు. అనంతరం పమ్మి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటాపాటా అందర్నీ అలరించింది. తెలంగాణ ఉద్యమ పాటలతో పంక్షన్ హాల్ దద్దరిల్లింది. గద్దర్ వేషధారణలో పాటలో అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు అన్వర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల్జా రెడ్డి, డిజిటల్ మీడియా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కోశాధికారి చంద్రన్న ప్రసాద్, కళాబృందం రాష్ట్ర నాయకులు పాలకుర్తి కృష్ణ, అంబాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలకు 96.40% హాజరు




**హైదరాబాద్, ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 23:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలతోపాటు 6, 7, 8, 9వ తరగతుల్లోని బ్యాక్‌లాగ్ సీట్లలో ప్రవేశాలకు ఎస్సీ గురుకులం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పరీక్షలకు 96.40 శాతం మంది హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 446 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఆయా ప్రవేశాల కోసం మొత్తం 1,67,662 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 1,61,618 మంది (96.40 శాతం) హాజరయ్యారని, 6,044 మంది గైర్హాజరైనట్లు ఎస్సీ గురుకులం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా భద్రాద్రి జోనల్ పరిధిలోని 5 జిల్లాల్లో గురుకుల ప్రవేశ పరీక్ష రాసేందుకు వచ్చిన ఐదుగురు విద్యార్థులకు నిరాశ ఎదురైంది. అధిక ఆదాయ పరిధిలో ఉన్నారని వీరిని పరీక్ష రాయనివ్వలేదు. హాల్ టికెట్ మంజూరు చేసి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి వచ్చాక అడ్డుకోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీకార్యదర్శి విశ్వనాథ్**

**వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 24 హుస్నాబాద్ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి విశ్వనాథ్ విచ్చేసి పట్టభద్రులకు దిశ నిర్దేశం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం.. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి పి. విశ్వనాథన్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సుధాకర్ , నిర్మలా జయరాజ్ ఇతర ముఖ్య నేతలు.. గ్రామాల వారిగా పట్టభద్రుల ఓట్లు ఎన్ని సాధిస్తారు..ఎలా వారిని ఓటు వేయించాలి తదితర వాటిపై అవగాహన కల్పించిన ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్. మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించండి.. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు.. అన్ని మన అభ్యర్థి కి పడాలి అందరూ కష్టపడాలి .. వాళ్లందరినీ వ్యక్తిగతంగా కలవండి ఒక్కొక్క ఎంపీటీసీ వారిగా ఓట్లు చేస్తే 40 వచ్చాయి పార్లమెంట్ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి మంచి మెజారిటీ వచ్చింది.. ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో మన నియోజకవర్గం




నుండి మంచి మెజారిటీ రావాలి హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అయిన ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.. పట్టభద్రులు ఎవరెవరు అనేది స్థానికంగా మీ అందరికీ తెలుసు ప్రతి ఒక్కరి ఓటు మనకు తెచ్చుకోవాలి.. పొరపాటున ఆ ఓటు వేరే పార్టీకి పడితే ఆ గ్రామంలో మనం నష్టపోతాం. 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. అమలు చేసిన పథకాలు కొనసాగిస్తూనే కొత్త కార్యక్రమాలు అమలు చేస్తున్నాం మీ అందరి సహకారంతో 92 మంది మాజీ ఎంపీటీసీ లకు ఇంచార్జి లుగా నియామకం. ఈ ఎన్నికలు మధ్యాహ్నం 3 వరకే ఉంటుంది. మన అభ్యర్థి సీరియల్ నెంబర్ 2.. ఆయన పక్కన 1 నెంబర్ వేయాలి పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా కష్టపడి పని చేశారు ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో కూడా అందరూ కష్టపడాలి. అందరినీ సమన్వయం చేసుకుంటూ పని చేయాలి అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవాల్సిందే.. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురాల్సిందే

# 5.40 లక్షల టన్నుల ధాన్యం మాయం

**రికవరీకి 314 రైస్ మిల్లులకు నోటీసులు!**



2022-23 రబీ సీజన్‌కు సంబంధించి 314 రైస్ మిల్లుల నుంచి 5.40 లక్షల టన్నుల ధాన్యం మాయమైనట్టు పౌర సరఫరాల శాఖ గుర్తించింది. ఈ ధాన్యం రికవరీకి చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా ఆ మిల్లులకు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది. దీనిపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ జిల్లాల అదనపు కలెక్టర్లకు సర్క్యులర్ పంపారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహించిన తనిఖీల్లో 30 జిల్లాల్లోని 314 మిల్లుల్లో ధాన్యం నిల్వలు తక్కువ ఉన్నట్లు గుర్తించారని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. మిల్లులకు నోటీసుల జారీ, న్యాయపరమైన చర్యలతో పాటు 25 శాతం జరిమానాతో ధాన్యాన్ని రికవరీ చేయాలని సూచించారు. మిల్లుల వారీగా మాయమైన ధాన్యం వివరాలను పొందుపర్చిన జాబితాను కూడా పంపారు. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి 38 లక్షల టన్నుల ధాన్యాన్ని గత ఏడాది జనవరిలో పౌర సరఫరాల సంస్థ వేలం ద్వారా విక్రయించింది. వేలంలో పాల్గొని ధాన్యాన్ని దక్కించుకున్న బిడ్డర్లు.. మిల్లర్ల నుంచి సుమారు 25 లక్షల టన్నుల ధాన్యాన్ని తీసుకున్నారు. మిగిలిన ధాన్యం నిల్వలు ఆయా మిల్లుల్లో లేవంటూ పౌరసరఫరాల సంస్థకు ఫిర్యాదు చేశారు. దీంతో నిర్వహించిన తనిఖీల్లో 314 రైస్ మిల్లుల్లో 5.40 లక్షల టన్నుల ధాన్యం లేదని గుర్తించారు.

# బీటీపీఎస్ పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి..

**జెన్‌కో అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం (బీటీపీఎస)లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయించాలంటూ జెన్‌కో అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రిక్, సివిల్, మెకానికల్ పనులను అగ్రిమెంట్ ప్రకారం నిర్దిష్ట గడువులో బీహెచ్‌ఈఎల్ కంపెనీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం ప్రజాభవన్‌లో బీటీపీఎస్ అభివృద్ధి పనులపై జెన్‌కో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. బీటీపీఎస్ యూనిట్ 1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల గురించి ఆరా తీశారు. మరమ్మతులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పీవీ శ్రీనివాస్ వివరించారు. జెన్‌కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక కారణాలతో ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రిసభ్య కమిటీ వేయాలని భట్టి ఆదేశించారు. సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. బీటీపీఎసలో ఏ చిన్న సంఘటన జరిగినా చీఫ్ ఇంజనీరే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఐటీడీఏ పీడీ ద్వారా స్థానిక గిరిజనులను పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ కార్మికులుగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని చెప్పారు. ప్రజాభవన్‌లో తనను కలిసిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలకు ఈమేరకు భరోసానిచ్చారు. అలాగే జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పదోన్నతులకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులిస్తామన్నారు.

# రక్తం బ్యాగుల చోరీపై సర్కార్ సీరియస్

**విచారణకు ఆదేశించిన వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** నిలోఫర్ ఆస్పత్రిలో రక్తం బ్యాగుల దొంగతనం వ్యవహారంపై సర్కార్ సీరియస్ అయింది. అక్కడి సిబ్బంది రక్తం బ్యాగులను దొంగలించి బయటకు అమ్ముకుంటున్నారని 'బ్లడ్ బ్యాంకుల్లో దొంగలు' పేరిట ఈనెల 22న 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురితమైంది. దీనిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి, విచారణకు ఆదేశించారు. అలాగే ఆస్పత్రి పనితీరు, అక్కడి ఉన్నతాధికారులపైనా వరుసగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో బోధనాస్పత్రుల సీనియర్ ప్రొఫెసర్లతో విచారణ కమిటీ వేయాలని మంత్రి ఆదేశించనట్లు సమాచారం. ఆస్పత్రిలో అందుతున్న వైద్యం నుంచి నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు వరకు పలు అంశాలపై ఈ కమిటీ పరిశీలన జరపనుంది. సూపరింటెండెంట్‌పై వస్తున్న ఆరోపణలపైనా ఆరా తీయనుంది.నిలోఫర్‌లో బ్లడ్ బ్యాంక్‌ల్లో చోరీ అంశంపై కమిటీ ప్రత్యేకంగా విచారణ జరుపనుంది. డీఎంఈ నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో ఇతర బోధనాస్పత్రుల ప్రొఫెసర్లతో ఆ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

# శ్రీశైల మల్లన్నకు చీరాల తలపాగా సిద్ధం

**ఈ దఫా పృథివి సుబ్బారావుకు దక్కిన అవకాశం**



**చీరాల, ఫిబ్రవరి23:** శ్రీశైల మల్లన్నకు మహాశివరాత్రి నాడు ధరింపజేసే తలపాగాను తయారు చేసే అవకాశం బాపట్ల జిల్లా చీరాల మండలం దేవాంగపురికి చెందిన పృథివి సుబ్బారావుకు దక్కింది. దశాబ్దాల కాలంగా సుబ్బారావు పూర్వీకులే మల్లన్న తలపాగాను మగ్గంపై స్వయంగా తయారు చేసి స్వామి తలకు చుట్టే ఆనవాయితీ కొనసాగిస్తున్నారు. ఇటీవల సుబ్బారావు తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంబారిన పడడంతో ఈ ఏడాది ఆయన కుమారుడు సుబ్బారావుకు అవకాశం దక్కింది. 3 నెలలపాటు శ్రమించి 360 మూరల పొడవున్న తలపాగాను తయారు చేశారు. దాన్ని ఆదివారం సుబ్బారావు, దుర్గ దంపతులు శ్రీశైలం తీసుకెళ్లారు.


# భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా ఏర్పాట్లు

**వేములవాడ కల్చరల్, ఫిబ్రవరి 23:** మహాశివరాత్రి జాత రకు విచ్చేసే భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో చేపడుతున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఆదివారం రాత్రి పరిశీలించా రు. ఉత్సవ కమిటీ సభ్యులతో ఆలయ పరిసరాలు, గుడిచెరువు, శివార్చన స్టేజీ, ధర్మగుండం, క్యూలైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబందిత అధి కారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రాజన్న ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఆలయానికి వచ్చే భక్తులు పోలీసులు ఏర్పాటుచేసిన సూచిక బోర్డు లను అనుసరిస్తూ పార్కింగ్ స్థలాలకు వెళ్లి తమ వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు.

# సీఎం రేవంత్‌కు రాహుల్ ఫోన్

**కార్మికులను రక్షించేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోవద్దని సూచన**

**ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ఆరా**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేశారు. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ఆరా తీసిన ఆయన.. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఘటనా స్థలానికి పంపానని.. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్‌ఆర్‌డీఎఫ, ఎస్డీఆర్‌ఎఫ్ రెస్క్యూ స్క్వాడ్‌నూ పంపామని సీఎం చెప్పారు. గాయపడిన వారికి వైద్య సహాయం అందించడం, సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామని వివరించారు. ప్రభుత్వం స్పందించిన తీరు, తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రశంసించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు.